



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 3 ఆగస్టు 2025 14 పేజీలు



# ఇక బయోమెట్రిక్...
# ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు....




- గ్రామ కార్యాలయాల్లో బయోమెట్రిక్ తప్పనిసరి
- సర్కార్ స్కూల్ టీచర్లకు ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానం
- జియో కోఆర్డినేట్ ఆధారంగా లాగిన్, లాగౌట్
- డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా సమగ్ర పర్యవేక్షణ
- నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు.. సస్పెన్షన్‌కు అవకాశం

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల్లో నిర్లక్ష్య విధులు, హాజరులో అనుచితంగా ప్రవర్తిస్తున్న ఉద్యోగులపై గట్టి




చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త అడుగులు వేసింది. ముఖ్యంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులపై పర్యవేక్షణ పెంచేందుకు బయోమెట్రిక్ హాజరు, ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) ను తెచ్చింది. 2లో

## పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా
# ప్రభుత్వ పాలన

రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

- వీ హబ్ ఉపకేంద్రం పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు
- ప్రతి కుటుంబానికి నెలకు సగటున 1200 విలువగల సన్న బియ్యం ఉచితంగా అందిస్తున్నాం
- మహిళల కోసం మంథని సమీపంలో ప్రత్యేక పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు కృషి
- నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



సూర్య మంథని

పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర ఐ.టి,పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు.శనివారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ,మహిళా శక్తి సంబరాలు కార్యక్ర మంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డుల జారీ చేయాలని, ప్రతిపక్షంలో అనేక సంద ర్భాలలో ధర్నాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులకు నూతన రేషన్ కార్డు లతో పాటు 50 నుంచి 60 రూపాయల విలువ చేసే సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన దొడ్డు బియ్యం సరఫరా చేయడం ద్వారా రీసైక్లింగ్ గురై అక్రమార్కులు మాత్రమే బాగు (మిగతా 2లో)

# కిసాన్ సమ్మాన్ పథకం ప్రపంచంలోనే రికార్డ్

సూర్య చొప్పదండి

- రైతుల కోసం 71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం మోదీదే
- సైకిళ్ల పంపిణీకి దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం లభిస్తోంది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

(వివరాలు 2లో)




# బిడ్డ ఆరోగ్య భవిష్యత్తుకు పునాది తల్లి పాలు

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య జగిత్యాల ప్రతినిధి

ప్రస్తుతం తల్లిదండ్రులు తమ బిడ్డకు అత్యుత్తమ సంరక్షణను అందించడంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటారని, ప్రసవం, అలాగే ప్రసవానంతర కాలంలో పిల్లల కోసం కొనసాగుతున్న సంరక్షణ కూడా చాలా ముఖ్యమైనదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

(మిగతా 2లో)



# ఇక బయోమెట్రిక్.. ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు ..

(మొదటి పేజీ తరువాయి)

**గ్రామ కార్యదర్శులకు బయోమెట్రిక్:**
పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోని గ్రామ కార్యదర్శులపై వచ్చిన నిర్లక్ష్య ఆరోపణల నేపథ్యంలో, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు త్వరలో అన్ని గ్రామ పంచాయతీల్లో బయోమెట్రిక్ మిషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఎంపీవోలు, డీపీవోల పర్యవేక్షణలో మార్పులు రావాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయడం ద్వారా విధుల్లో నిర్లక్ష్యానికి చెక్ పెట్టే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెన్షన్ వంటి కఠిన చర్యలూ తీసుకోనున్నారు.

**ఉపాధ్యాయులకు ఎఫ్ఆర్ఎస్:**
ఇక ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు హాజరులో పారదర్శకత తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఫేస్ రికగ్నిషన్ ఆధారిత హాజరు విధానాన్ని (ఎఫ్ఆర్ఎస్) ప్రవేశపెట్టింది. ఇప్పటికే ఈ విధానం విద్యార్థులకు అమలవుతుండగా, ఆగస్టు 1 నుంచి టీచర్లకూ పూర్తిస్థాయిలో అమలుకానుంది. ఇది మొదట ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రారంభమై, వారం రోజుల్లో అన్ని సర్కార్ బడుల్లో అమలవుతుంది.

**జియో కోఆర్డినేటెడ్ లాగిన్, లాగౌట్ విధానం:**
ఈ విధానంలో టీచర్లు ఉదయం పాఠశాలకి వచ్చినప్పుడు, సాయంత్రం తిరిగి వెళ్తున్నప్పుడు స్కూల్ ఆవరణలో నుంచే మొబైల్ ద్వారా ముఖాన్ని స్కాన్ చేసి హాజరు నమోదు చేయాల్సి ఉంటుంది. స్కూల్ ప్రాంగణం నుంచే జియో కోఆర్డినేట్ ఆధారంగా లాగిన్, లాగౌట్ చేయడం తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది.

**డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా పరిపాలన:**
ఈ వ్యవస్థను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా నడుపుతున్నారు. యాప్ ద్వారా ఎన్ని విద్యార్థులు హాజరయ్యారు, మధ్యాహ్న భోజన నిర్వహణ ఎలా జరిగింది అనే వివరాలు నేరుగా ప్రభుత్వానికి చేరేలా వ్యవస్థను రూపొందించారు. తాజాగా ఈ యాప్‌లో స్టాఫ్ సెక్షన్ చేర్చడం ద్వారా టీచర్ల హాజరు వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నారు.




ఫేస్ రికగ్నేషన్‌తో అటెండెన్స్ పొందుతున్న టీచర్లు

**పారదర్శకతే లక్ష్యం:**
ఈ చర్యల ద్వారా ఉద్యోగుల నిర్లక్ష్యానికి తావులేకుండా చూడడమే కాక, ప్రభుత్వ విధుల్లో పారదర్శకత, నిష్పక్షపాతత, విధేయతకు పెద్దపీట వేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం. ఉద్యోగులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించేందుకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ చర్యలు దోహదపడతాయని అధికారులు పేర్కొంటున్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

(మొదటి పేజీ తరువాయి)

పడ్డారని, నేడు సన్న బియ్యం సరఫరా పేద ప్రజలకు ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి సగటున నెలకు 1200 రూపాయల విలువ గల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ కార్యక్రమం సక్రమంగా చేయాలని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం కోసం పెద్ద ఎత్తున ఆదర్శ పాఠశాలలను మన హయాంలో ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. వేములవాడ రాజన్న, కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి, సమక్క సారలమ్మ జాతర వెళ్లడానికి, రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేసేందుకు ఆర్టీసీ బస్సుల్లో ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని అన్నారు.ఆర్టీసీ బస్సుల లో ఉచితంగా ప్రయాణించే మహిళలకు ఇప్పటి వరకు 200 కోట్ల పైగా జీరో టికెట్లు జారీ చేసి 6680 కోట్ల రూపాయలు మహిళల తరఫున ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. పేద ప్రజల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాల పథకం డబ్బులను గత ప్రభుత్వం జమ చేయలేదని మంత్రి విమర్శించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమం మళ్ళీ ప్రారంభించామని అన్నారు. మహిళలు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందేందుకు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పార్క్ మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు వ్యాపార నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు వీ-హబ్ ఉప కేంద్రం పెద్దపెల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద డైయిరీ, పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. మహిళలకు మంథని లో కుట్టు మిషన్ శిక్షణ అందిస్తున్నామని, రాబోయే కాలంలో కొన్ని కంపెనీలను ఇక్కడ ఏర్పాటు ప్రతిపాదనలు ఆలోచిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టామని అన్నారు.రైతు సోదరులకు ఒకే సంవత్సరంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. 9 రోజుల



వ్యవధిలో 9 వేల కోట్ల రైతు భరోసా సోమ్ము విడుదల చేశామని అన్నారు. ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంచామని, మొదటి సంవత్సరంలో 60 వేల నిరుద్యోగ యువతకు ప్రభుత్వ నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు ఉపాధి కల్పించాలని గతంలో ఎన్నడు లేని విధంగా భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం జరిగిందని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో మొదటి దశలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు ఇల్లు చేరేలా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని, ప్రతి సంవత్సరం నూతనంగా ఇండ్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు.ఇండ్ల స్థలాలు లేని నిరు పేదలకు ప్రభుత్వ భూములను కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు కట్టించే సంకల్పం చేస్తున్నామని అన్నారు. అడవి సోమన పల్లి లో 200 కోట్లు ఖర్చు చేసి కార్పొరేట్ స్థాయికి దీటుగా ఉండేలా ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు పెంచామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గత 20 నెలల కాలంలో ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించిన ప్రాధాన్యత పై సంబరాలు చేసుకుంటూ భవిష్యత్తులో మహిళల అభ్యున్నతి కి ప్రణాళికలు సిద్ధం చేసుకోవడానికి మహిళా శక్తి సంబరాలు జరుపుకుంటున్నామని అన్నారు.

జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డుల ద్వారా 25 వేల పైగా ప్రజలకు లబ్ధి పొందనున్నారని తెలిపారు. రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుందని, ప్రజలు నేరుగా ప్రజా పాలన కేంద్రాలు, మీ సేవా సెంటర్ల ద్వారా దరఖాస్తు చేసుకుంటే విచారించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు రామగిరి, మంథని, ముత్తారం, కమాన్ పూర్ మండలాలకు చెందిన 2389 స్వశక్తి మహిళా సంఘాలకు 2 కోట్ల 37 లక్షల వడ్డీ రాయితీ చెక్కులు, సహజంగా మరణించిన 17 మంది సంఘ సభ్యులకు 14 లక్షల 66 వేల 344 రూపాయల లోన్ బీమా చెక్కులు, ప్రమాదవశాత్తు మరణించిన ఒక మహిళా సంఘ సభ్యురాలి కుటుంబానికి 10 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు, 385 శివశక్తి మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా మూడు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అంతకు ముందు మంథని పట్టణం లో పెట్రోల్ బంక్ ఏరియా ,పెద్దపల్లి రోడ్డు, గోదావరిఖని రోడ్డులో 6 కోట్ల 70 లక్షల రూపాయలతో నెలకొల్పిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను, రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో 2 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో కల్వచర్ల నుంచి లోంక కేశారం వరకు నిర్మించిన సిసి రోడ్డు ను మంత్రి ప్రారంభించారు. మంథని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంథని పట్టణంలో 20 కోట్ల 50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే 410 ఇందిరమ్మ ఇండ్ల పైలాన్, 7 గ్రామాలలో కోటి 40 లక్షలతో నిర్మించే గ్రామపంచాయతీ భవనాలకు, ఎక్లాస్పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2 కోట్ల 70 లక్షలతో నూతనంగా నిర్మించబోతున్న బాయ్స్ హాస్టల్ భవనానికి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సింగరేణి సిఎస్ఆర్ నిధుల కింద పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే క్యూఆర్ కోడ్ పుస్తకాలు పంపిణీ చేసారు. అటవీశాఖ మరియు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డ ఆరోగ్య భవిష్యత్తుకు పునాది తల్లి పాలు

(మొదటి పేజీ తరువాయి)

శనివారం వెల్గటూర్ మండలంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారం లో తల్లి పాల వారోత్సవాలు అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. పుట్టిన గంట లోపు ముర్రు పాలు పట్టడం వలన కలిగే లాభాల, నార్మల్ డెలివరీ యొక్క ఇంపార్టెన్స్ గురించి తెలిపారు. తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమైనవి. వీటిలో అనేక పోషకాలతో పాటు విటమిన్లు ఉంటాయి. వీటివల్ల బిడ్డడికి వివిధ వ్యాధుల నుండి వ్యాధి నిరోధక శక్తి సంక్రమిస్తుంది. బిడ్డ పుట్టిన వెంటనే మొట్టమొదట వచ్చేపాలని ముర్రుపాలు అంటారు. ఈ ముర్రుపాలను బిడ్డ పుట్టిన మొదటి గంట లోపల బిడ్డకు తాగించాలి. అలాగే బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల వరకు కేవలం తల్లిపాల మీదనే పెంచాలి. ఎలాంటి ద్రవపదార్థాలు కానీ ఇతర పదార్థాలు కానీ ఇవ్వకూడదు. దీనివల్ల బిడ్డకు తల్లి ఆరోగ్యంగా ఉండడానికి తోడ్పడు తుంది. ప్రస్తుత సమాజంలో చాలామంది తల్లులు అనేక అపోహల వల్ల ముఖ్యంగా బిడ్డ సిజేరియన్ వల్ల పుట్టడం జరిగిందని లేదా బిడ్డ పుట్టిన తర్వాత జ్వరం వచ్చిందని లేదా తల్లి చాలా బలహీనంగా ఉందని లేదా బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తమ అందానికి నష్టం వాటిల్లుతుందని చాలామంది బిడ్డకు పాలు పట్టడం జరుగుతలేదు. మొత్తం 100 బాలింతలను తీసుకుంటే 65 మంది మాత్రమే బిడ్డకు పాలు ఇవ్వడం జరుగుతుంది. మరి అందుకే ప్రస్తుతం మన సమాజంలో అనేకమంది పిల్లలు బలహీనంగా పుట్టడం జరుగుతుంది. భవిష్యత్తులో బిడ్డ ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు రావద్దు అనుకుంటే ప్రతి తల్లి తమ బిడ్డకు పుట్టిన గంటలో పాలు తాగించి ఆ తర్వాత ఆరు నెలల వరకు కేవలం తల్లిపాల మీద పెంచాలని తెలిపారు. తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే కరపత్రాలను విడుదల చేశారు.అనంతరం స్థంభంపల్లి దివ్యాంగుడికి సుమారు రూపాయలు 1,20,000 విలువగల స్కూటీని ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరేష్, పతక శిశు సంక్షేమ అధికారిని వాణిశ్రీ, సూపర్వైజర్లు పవిత్ర, ఆండాలు, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ మధు, ఎఫ్ ఆర్ ఓ కొండయ్య పాల్గొన్నారు

# కిసాన్ సమ్మాన్ పథకం ప్రపంచంలోనే రికార్డ్

సూర్య చొప్పదండి



చొప్పదండిలో సైకిళ్ల పంపిణీ, కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమాల్లో శని వారం కేంద్ర మంత్రి బండి సంజయ్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతితో కలిసి పాల్గొన్నారు.వారణాసిలో పీఎం సమ్మాన్ ఉత్సవ్ దివస్ లో పాల్గొని ప్రధాని మోడీ ప్రసంగాన్ని తిలకించారు. అనంతరం సంజయ్ చేతుల మీదుగా టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణి చేశారు.అనంతరం మాట్లాడుతూఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు.దీనిని దృష్టిలో ఉంచుకుని గత 11 ఏళ్లలో రైతుల సంక్షేమం, వ్యవసాయం, అనుబంధ రంగాలకు దాదాపు రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత మోదీ సర్కార్ కే దక్కిందన్నారు. రైతును రారాజు చేయడమే లక్ష్యంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 9 కోట్ల 70 లక్షల మందికిపైగా రైతుల ఖాతాల్లో రూ.3.89 లక్షల కోట్లకుపైగా సొమ్ము ను జమ చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. చొప్పదండి మండలంలోనే 4 వేల 612 మంది రైతుల అకౌంట్లో 92 లక్షల 24 వేల రూపాయలను జమ చేయడం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం 11ఏళ్లలో వడ్లు, గోధుమలుసహా రైతులు పండించే పంటలన్నింటికీ కనీస మద్దతు ధర అందించేందుకు16 లక్షల 35 వేల కోట్లకు పైగా నిధులను ఖర్చు చేసిందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మోదీ రైతును రాజును కాదు రారాజును చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు.టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీకి అద్భుతమైన స్పందన లభిస్తోందని దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను మరింతగా అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలున్న ఉపాధ్యాయులున్నారని, అందులో చదివితే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో బాగా చదివి టెన్త్ ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్ విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు.కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సైకిళ్లు ఎంతగానో ఉపయోగ పడతాయని, టైమ్, శ్రమ రెండు కలిసి వస్తాయని బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# నాటి రోజులు ఎటుపోయే!

**- కోరిన కోరికలు తీర్చే కొండంత కొత్త దేవునికి శ్రావణమాస శోభ లేక పాయే!**

**- ఆ నాయకులు తలుసుకుంటే మళ్లీ కొత్త దేవునికి జాతరలు జరుగుతాయి అంటున్న ఆలయ భక్తులు**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న కోరిన కోరికలు తీర్చే కొండంత కొత్త హనుమాన్ దేవునికి ఆనాటి రోజుల్లో శ్రావణమాసం మొదలైన నాటి నుండి నెల రోజులపాటు ప్రతి నెల శనివారం, సోమ వారం, మంగళవారాలలో భక్తులు పూజలు చేసి శోభయాత్ర జరిపే వారని చందుర్తి, మల్యాల, రామన్నపేట గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకునే వారని నాటి రోజులు పోయి ఆలయానికి వచ్చే భక్తులే కరువయ్యారని శ్రావణమాసం మొదలై రెండు శనివారాలు అయిపోయిన భక్తులు నేత ఆలయం బోసిపోయిందని శనివారం రోజున





ఆలయానికి వచ్చిన పలువురు భక్తులు ఆనాటి రోజులు గుర్తు చేసుకుంటూ ఒకరికి ఒకరు చర్చించుకున్నారు. శ్రావణమాసం మొదలైన నాటి నుండి కొత్త హనుమాన్ దేవాలయానికి ఈ మూడు గ్రామాల ప్రజలే కాకుండా మొక్కులు ఉన్న మండలంలోని ఇతర గ్రామస్తులు కూడా వచ్చి స్వామి వారిని దర్శించుకునే వారని పాఠశాలలోని విద్యార్థులు పిక్నిక్‌గా దేవాలయానికి వచ్చి రోజంతా ఆనందంగా గడిపేవారు అని శని సోమ మంగళవారాలలో ఆలయ ప్రాంతంలో సందడి నెలకోనేదాని ఆహ్లాద వాతావరణము ఉండేదని అనుకున్నారు. స్వామివారి ఆవరణలో తవ్విన బావి 4, 5 గజాలకే స్వామివారి మహిమతో బావినిండా నీరు ఉండేదని బావి వద్దకు గల తొవ్వ సరిగా లేకపోవడంతో వేరే కాల్వ ప్రక్కన ఉన్న తోవకుండా వచ్చిన భక్తులు బావిని విని యోగించకపోవడంతో బావి ఆనవాలు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన నాయకులు పొన్నాల శ్రీనివాసరావు, పులి సత్యం, బాసెట్టి మౌలాయ బాసట్టి భాస్కర్ తలుచుకుంటే ఆలయానికి పూర్వ వైభవం వస్తుందని మళ్లీ శ్రావణమాసంలో శోభయనంగా మారుతుందని ఆయా వారాలలో ఆయా గ్రామస్తుల సహకారంతో పలు కార్యక్రమాలు స్వామివారికి చేపడితే మళ్లీ పూర్వ వైభవం వచ్చి శోభయానం సంతరించుకుంటుందని జాతరలు జరుగుతాయని స్వామి వారిని కొలిస్తే కోరిన కోరికలను తీర్చే కొండంత దేవుడని ఈ సందర్భంగా అన్నారు.



# దొంగిలించిన ఫోన్ల యూపీఐతో డబ్బులు స్వాహా...

**- నిందితుని అరెస్టు చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు**

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మొబైల్ ఫోన్లు దొంగిలించి వాటిలో ఉన్న ఫోన్ పే, గూగుల్ పే ద్వారా బ్యాంకు ఎకౌంట్‌లను ఖాళీ చేస్తున్న నిందితుని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే వెల్లడించారు. శనివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పశ్చిమ బెంగాల్ కు చెందిన హరి బర్మన్(32) అని నిందితుడు గుత్తి,గుంతకల్ మధ్య రైలులో సంచరిస్తూ మొబైల్ ఫోన్ల చోరీకి పాల్పడుతున్నారని ఎస్పీ వెల్లడించారు. దొంగిలించిన మొబైల్ ఫోన్ల యూపీఐ పాస్వర్డ్ మార్చి ఆయా ఫోన్‌లలో ఉన్న ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఆర్థిక మోసానికి పాల్పడ్డాడని ఆయన తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరికొండ గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి మార్చి 12న తిరుపతి వెళుతుండగా రైలులో అతని భార్య మొబైల్ ఫోన్ చోరీకి గురైనట్లు,తర్వాత ఆ ఫోను నుండి 12 వేల రూపాయలు ఇతర అకౌంట్లకు ట్రాన్స్ఫర్ అయినట్లు రుద్రంగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని ఎస్పీ తెలిపారు. శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుని పట్టుకునేందుకు ప్రత్యేక టీంను ఏర్పాటు చేశారని ఆయన అన్నారు.చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు నేతృత్వంలో జిల్లా సైబర్ క్రైమ్ ఆర్.ఎస్.ఐ జునైద్ కానిస్టేబుల్ కిట్టు,మహేష్,గంగి రెడ్డి, రాజు ఆధ్వర్యంలో స్పెషల్ టీం ఏర్పాటు చేసి



సాంకేతికత ఆధారంగా నింధితుడు హరిని శనివారం విజయవాడలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడు సుమారు 5 లక్షల మేర మోసానికి పాల్పడినట్లు ఆయన వివరించారు.నిందుతుణ్ణి చాకచక్యంగా పట్టుకోవడంలో కృషి చేసిన చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు, సైబర్ ఆర్.ఎస్.ఐ జునైద్, కనిస్టేబుళ్ళు కిట్టు, రాజు, గంగిరెడ్డి, మహేష్‌లను ఎస్పి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

## గంజాయి మత్తుకు బానిసై యువత బతుకులు నాశనం చేసుకోవద్దు

**- సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి**

**- ఇల్లంతకుంటలో గంజాయి పట్టివేత, యువకుడి అరెస్టు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



గంజాయి మత్తుకు బానిసై యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని, గంజాయి విక్రయించిన, సేవించిన కేసులు తప్పవని సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి సూచిస్తూ, హెచ్చరించారు.ఆయన కధనం ప్రకారం శనివారం మండలంలోని చింతలకుంటపల్లే గ్రామానికి చెందిన మాతంగి మనీష్ అనే యువకుడు కరీంనగర్‌లోని వాటర్ ప్లాంట్‌లో పని చేస్తు అక్కడే మత్తుకి జల్సాలకు, అలవాటు పడి తొందరగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో, కరీంనగర్‌లో ఉంటున్న వ్యక్తి వద్ద నుంచి గంజాయి కొని ఇల్లంతకుంటలో గంజాయిని విక్రయించేందుకు బతుకమ్మ తెప్ప వద్దకు రాగా సమాచారం తెలుసుకున్న ఇల్లంతకుంట పోలీసులు పట్టుకొని అరెస్టు చేసి,110 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోని,కోర్టుకు తరలించినట్లు సిఐ తెలిపారు.ఎస్సై శ్రీనివాస్ రావు తదితరులు వున్నారు.

## నేత కళాకారుడు హరిప్రసాద్‌కు నాగుల మల్లయ్య సాహితీ పురస్కారం

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల కేంద్రంగా సాహితీ, కళా రంగాల్లో సేవలు అందించిన వారికి అందిస్తున్న నాగుల మల్లయ్య స్మారక పురస్కారం 2025 సంవత్స రానికి గాను సిరిసిల్లకు చెందిన ప్రముఖ చేనేత కళాకారులు,వెల్ది హరి ప్రసాద్ ఎంపికయ్యారు. చేనేత కళలో అనేక అద్భుతాలను రూపొందించి సిరిసిల్ల ఖ్యాతిని ఖండం తరాలకు వ్యాపింప చేసిన కళాకారుడు వెల్ది హరి ప్రసాద్ పురస్కారాన్ని అందజేయనున్నట్టు కమిటీ సభ్యులు నాగుల సంతోష్,ఎండి సలీంలు శనివారం వెల్లడించారు. నాగుల మల్లయ్య జయంతి అయిన ఆగస్టు 4వ తేదీన సిరిసిల్ల టౌన్ క్లబ్ లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో హరి ప్రసాద్ పురస్కారాన్ని అందుకో నున్నారు.గడిచిన 38 సంవత్సరాలుగా నాగుల మల్లయ్య స్మారక పురస్కార కమిటీ సాహితి కళా రంగంలో సేవలు అందించిన ప్రముఖులకు పురస్కా రాన్ని అందిస్తున్నారు. ఆగస్టు 4వ తేదీన ఈ పురస్కార కార్యక్రమానికి ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరుకానునట్లు పురస్కార కమిటీ నిర్వాహకులు ఎండి సలీం, నాగుల సంతోష్ మీడియా సమావేశం లో తెలిపారు. హరి ప్రసాద్ పురస్కారానికి ఎంపిక కావడం పట్ల సిరిసిల్ల ప్రాంతానికి చెందిన పలువురు కవులు కళాకారులు రచయితలు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**సూర్య తంగళ్లపల్లి**



భారతీయ జనతా పార్టీ తంగళ్ళపల్లి మండల భారతీయ జనతా పార్టీ తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో జడ్పిహెచ్ఎస్ తాడూరు,మండపల్లి పాఠశాలలో బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా మోదీ గిఫ్ట్‌గా సైకిళ్ల పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్, ప్రధానోపాధ్యాయులు బూర రవీందర్, కూనబోయిన వేణు,మండేపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు గుండ్లపల్లి ఆరాధన, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు, కోస్నీ వినయ్ యాదవ్, ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్, బూత్ అధ్యక్షులు బోల్గాం భాస్కర్ గౌడ్, మీరలా ఎల్లయ్య, బక్కశెట్టి రాజు, మండేపల్లి గ్రామంలో భూత అధ్యక్షులు గోనపల్లి శ్రీనివాస్ రెడ్డి, గుర్రం రంజిత్ గౌడ్,రెడ్డిమల్ల సుందర్, కోత్వాల వామన్, నగునూరి శేఖర్, పొన్నం నిఖిల్, అఖిల్, నగునూరి నరేష్,గోపి, బొంబాయి సురేష్, ఇటుకల మహేందర్,నాగుల శ్రీనివాస్, మ్యకల సురేష్,సామల బాల మల్లేశం, జీవన్ రెడ్డి, పాతూరి శ్రీనివాస్, నవీన్ రెడ్డి, నక్క బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా రూపశిల్పికి ఘన నివాళులు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం సను గుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున జాతీయ జెండా రూప శిల్పి పింగళి వెంక య్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతక రూపశిల్పి అయిన పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరు ముఖేష్ పింగళి వెంకయ్య జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**- హర్షం వ్యక్తం వ్యక్తం రైతులు**

**- తులం బంగారం ఇస్తామని చెప్పి ఎన్నికల ముందు హామీ ఇచ్చి మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో బిజెపి నాయకులు రైతులతో కలిసి నరేంద్ర మోడీ చిత్రపటానికి హర్షం వ్యక్తం చేస్తూ శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు మాట్లాడుతూ ఈ రోజు రైతుల ఖాతాలో పిఎం కిసాన్ 20 డబ్బులు రైతుల ఖాతాలో జమ కావడంతో రైతులు వర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కానీ మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇది ఇస్తా అని మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఎన్నికల ముందు హామీ ఇచ్చి మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారి మహేష్, రాజు, బోడ, వెంకటి, శ్రీనివాస్ నాయక్, లింబాద్రి, కుమార్, నరసయ్య, రాజేశం, నాయకులు, రైతులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

జగిత్యాల

ఆదివారం 3 ఆగస్టు 2025




# ఎరువుల దుకాణంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలో మన గ్రోమోర్ దుకాణంలో ఎరువుల సరఫరాపై జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎరువుల విక్రయాలకు సంబంధించినన రికార్డులను పరిశీలించారు. ఎరువుల దుకాణం ముందు సూచిక బోర్డు తప్పనిసరి ఉంచాలని, సూచిక బోర్డుపై ఎరువులు మందులు విత్తనాలు ధరల పట్టిక లో ధరలు రాయాలని ఆదేశించారు. రైతులకు సరైన ధరలకు అమ్మాలని సూచించారు. అదే విధంగా రైతులకు ఎరువులు విత్తనాలు నాణ్యతమైనవి అందించాలని, కాలం చెల్లిన మందులను రైతులకు అమ్మ రాదని పేర్కొన్నారు. ఎరువులు స్ప్రే మందులు సరైన ధరలకు అమ్మాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులతో ఒక ఎకరానికి ఎంత ఎరువులు వేస్తున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతమైన మందులు ఇస్తున్నారా. అడిగి తెలుసుకున్నారు. దుకాణదారు యజమానులకు రైతులకు నాణ్యతలేని ఎరువులు మందులు విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, మండల అధికారి ఏవో వినీల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### మండల మహిళా సమాఖ్యలు

# ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహిళ సంఘాల సభ్యులకు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత మండల సమాఖ్య ప్రతినిధులపై ఉందని జిల్లా గ్రామీణ భివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా సమాఖ్య కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా సమాఖ్య సమావేశంలో అయన పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అట్టి సంక్షేమ పథకాలు పేద మహిళలకు అందేలా కృషి చేయాలనీ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా లభిస్తున్న వివిధ ఆదాయభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయించి వారి ఆర్థిక స్థితి గతులను మెరుగు పరిచేలా కృషి చేయాల్సిన బాధ్యత మండల సమాఖ్యలదని అన్నారు. అట్టి బాధ్యతలు అమలు పరిచేలా పర్యవేక్షణ జిల్లా సమాఖ్య కృషి చేయాలనీ, అలాగే ప్రభుత్వ హాస్టల్స్‌కి కాస్మోటిక్స్ సరఫరా మహిళా సంఘాల వారు సప్లయ్ చేయడానికి సెర్ప్ నుండి ఆదేశాలు వచ్చాయని తెలిపారు. కాబట్టి సంబంధిత మండలాల నుండి ప్రపోజల్స్ లాగిన్ లో ఎంట్రీ చేయాలనీ, రాబోవు సీజన్ లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలు పెంచేలా చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా సమాఖ్య క్యాంటిన్‌ని ఇంకా ఆధునిక హంగులు చేసేలా చూడాలని, ఉల్లాస్ సర్వే పూర్తి చేయాలనీ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు రెండో జత త్వరిత గతిన కుట్టి ఇవ్వాలని అన్నారు.జిల్లా సెర్ప్ ఎపిడీ సునీత మాట్లాడుతు మండల, గ్రామ సమాఖ్యలు,స్వశక్తి సంఘాల పుస్తకాల నిర్వహణ, ఆర్థిక లావాదేవీల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని, బ్యాంకు లింకేజి, స్త్రీనిధి రుణాలు టార్గెట్ ప్రకారం సిబ్బందితో పూర్తి చేయించాలని, మండల సమాఖ్య ఓబీ సభ్యుల గ్రామ సమాఖ్యలు, స్వశక్తి సంఘాల నిర్వహణ పూర్తి స్థాయిలో సక్రమంగా నిర్వహించేలా ఉండాలని, ఖచ్చితంగా సమావేశంలో తీర్మానం చేసి ఉండాలని అన్నారు. ఇంకా ఫామ్, నాన్ ఫామ్, సంస్థగత నిర్మాణం, మార్కెటింగ్, డ్రెస్ లు కుట్టుట ఇంకా పలు సెర్ప్ కార్యక్రమాల గూర్చి సభ్యులకు తెలియజేయడం జరిగింది.జిల్లా డి.పి.యం.లు విజయ భారతి, నారాయణ, రమేష్, నాగేశ్వర్ రావు, స్త్రీనిధి ఆర్. యం. రాం నారాయణ,జిల్లా ఎపియంలు కే.చక్రవర్తి,ఆర్. త్రివేణి,వి. గంగాధర్, ఏ.శ్రీనివాస్, యం.డి. అహ్మద్ హుస్సేన్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు డి. సరోజన, ప్రధాన కార్యదర్శి ఎన్. ఆమనీ, కోశాధికారి సి. హెచ్. హరిత, జెడ్ ఎస్ అసిస్టెంట్ భాగ్య లక్ష్మి, 18 మండలాల మండల సమాఖ్యల అధ్యక్షురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ భాషపై శ్రద్ధ చూపండి

**- జిల్లా విద్యాధికారి రాము**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



విద్యార్థులకు ఉర్దూ భాష ప్రాముఖ్యతను తెలియజేసి ఉర్దూ భాషపై శ్రద్ధ చూపే విధంగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారి రాము సూచన చేశారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని రూబీ ఫంక్షన్ హాల్లో జరిగిన గవర్నమెంట్ హైస్కూల్ కాజీపుర(ఉర్దూ మీడియం) గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎంఏ రహీం పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ నిర్వహించే పోటీ పరీక్ష లలో ఉర్దూ సబ్జెక్ట్ ఆప్షనల్ గా ఉన్నందున విద్యార్థులకు చిన్న వయసు నుండి ఉర్దూ భాష యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత బ్యాక్ లాగ్ ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టల నియామకానికి నోటిఫికేషన్ ఇవ్వలేదని ఇప్పుడు ప్రత్యేక రిక్రూట్మెంట్ ద్వారా దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 400 బ్యాక్ లాగ్ ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను ప్రత్యేక రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాలకు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేయాలని కోరార్ను. అనంతరం రహీం క్రమశిక్షణ అంకితభావంతో పనిచేసే వ్యక్తి అని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా రహీంని ఘనంగా సన్మానించార్ను. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సమ్ముద్దీన్, జమైతే ఇస్లామీ హిందూ అధ్యక్షులు సోయబుహులక్, పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు వాజిద్, సైఫుద్దీన్, యూసుఫ్, అలీ, తస్లీమ్ భాష, ఉపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు వ్యాక్సినులా పనిచేస్థాయి

**సూర్య జగిత్యాల అర్బన్**



తల్లిపాలు బిడ్డకు వ్యాక్సిన్ లాగా పనిచేస్తాయని, బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రు పాలు తాగించాలని అంగన్వాడీ సూపర్ వైజర్ కవితారాణి అన్నారు. జగిత్యాల పట్టణంలోని చిలుకవాడ, కాపువాడ అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కవితారాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగష్టు మొదటి వారంలో తల్లి పాల వారోత్సవాలు అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమైనవని, వీటిలో అనేక పోషకాలతో పాటు విటమిన్లు ఉంటాయన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల వరకు కేవలం తల్లిపాల మీదనే పెంచాలని,దాంతో పాటు పోషకాలు అందించాలన్నారు. గర్భిణీలకు సీమాంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దయావతి, పవిత్ర, ఏఎన్‌ఏం మాదేశి శిరీషా, ఆశా కార్యకర్త లావణ్య, ఆయా స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పాలు బిడ్డలకు అమృతం

**- సూపర్ వైజర్ అలవాల భారతి**

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని మ్యాదరి వాడ పోచమ్మ ఆలయం వద్ద శనివారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.అమ్మ పాలు బిడ్డలకు అమృతం అని కోరుట్ల అంగన్ వాడి సూపర్ వైజర్ అలవాల భారతి అన్నారు.ఈ సందర్భంగా అంగన్ వాడి సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ తల్లిపాల వల్ల శిశువులకు పరిపూర్ణమైన పౌష్టికాహారం అందుతుందని,రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల వల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాలు ఆమె వివరించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులు, గర్భిణీలకు అంగన్‌వాడి సూపర్ వైజర్ అలవాల భారతి పరిపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి శృతిలయ, అంగన్ వాడి టీచర్లు అన్నం లక్ష్మి, ప్రసన్న లక్ష్మి, శ్రీదేవి, భాగ్యలక్ష్మి, బదర్ సుల్తాన, ఆశాలు, తల్లులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్. ఎస్. ఎస్ ఆధ్వర్యంలో " క్లీన్ అండ్ గ్రీన్ " కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని కళాశాల ఆవరణలో మైదానంలో పిచ్చి మొక్కలు తొలగించరు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే. వేణు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. భాస్కర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూనియర్ న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి

**- బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు కూర్మాచలం ఉమా మహేష్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జూనియర్ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని బీసీ న్యాయవాదుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు కూర్మాచలం ఉమా మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు ఎక్కువ అయ్యాయని వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావడానికి కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు చొరవ చూపాలని అన్నారు. యువ న్యాయవాదులకు స్టైఫండ్ రూ.10 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాటలను గుర్తు చేశారు .హెల్త్ ఇన్సూరెన్స్ పరిధిని పెంచాలని, స్టేషన్ బెయిల్ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని అన్నారు. జూనియర్ న్యాయవాదులకు వారి ప్రాక్టీస్ ప్రారంభంలో ఆర్థికంగా సహాయపడటానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. జూనియర్ న్యాయవాదులకు వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి, వృత్తిపరమైన మార్గదర్శకం అందించడానికి శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## తల్లిపాలు పుట్టిన బిడ్డకు అమృతం...

**సూర్య మెట్‌పల్లి**



అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు (తల్లి పాలు) అమృతం లాంటివని ప్రతి చంటి బిడ్డకు తల్లిపాలు అందించాలని,తల్లిపాల ద్వారానే బిడ్డ ఎదుగుదల ఉంటుందని. ప్రభుత్వ సామాజిక వైద్యశాల సూపర్డెంట్ సాజిద్ హైమద్, మిషన్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ హెప్సిబా, అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ, శోభారాణి లు అన్నారు. తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా శనివారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో తల్లిపాల విశిష్టతపై తల్లులకు అవగాహన కల్పించారు. అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఆరు నెలల వయస్సు వచ్చేవరకు తల్లిపాలను అందించాలని డబ్బా పాలు శ్రేయస్కరం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మాదాస్తు పద్మ, లక్ష్మి, నాజిమా, లావణ్య, గంగ లక్ష్మి, సుమలత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.





### ఏడేళ్ల క్రితం చేపట్టిన

## రామగుండం ఎత్తిపోతల పథకం నేడు ప్రారంభం

### - హాజరుకానున్న పలువురు మంత్రులు

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గం లోని ఎస్సారెస్పీ ఆయకట్టు భూములను స్థిరీకరించేందుకు ఏడేళ్ల క్రితం చేపట్టిన రామగుండం ఎత్తిపోతల పథకం పనులను స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చొరవతో ఎట్టకేలకు పూర్తయ్యాయి. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా ఎస్సారెస్పీ డి-83 కాలువ పరిధిలోని 17ఎల్, 27ఎల్ ఉప కాలువల ద్వారా 13,386 ఎకరాల భూముల స్థిరీకరణ జరగనుంది. ఆదివారం రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల రావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తో కలిసి ప్రారంభించనున్నారు. రామగుండం మండలం ఎల్లంపల్లి వద్ద గోదావరి నదిపై శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మించినప్పటికీ, ఇదే ప్రాంతానికి ఆ ప్రాజెక్టు ద్వారా సాగు నీటిని ఇవ్వక పోవడంతో ఎక్కడో ఉన్న శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నీటిపైనే రైతులు ఆధారపడాల్సి వచ్చింది. అక్కడి నుంచి సక్రమంగా నీళ్లు రాక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నందున, దీనికి పరిష్కారంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రామగుండం ప్రాంత రైతులకు సాగు నీటిని అందించేందుకు ఏడేళ్ల క్రితం చేపట్టిన రామ గుండం ఎత్తిపోతల పథకం పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. రామగుండం, పాలకుర్తి,



అంతర్గాం మండలాల్లోని పలు గ్రామాల్లో గల సుమారు 13 వేల ఎకరాలకు పైగా భూములకు ఎస్సారెస్పీ డి- 83, 27ఎల్, 17ఎల్ కాలువల ద్వారా సాగు నీరు అందుతుంది. ఈ భూములు కాలువకు చివరన ఉండడంతో సక్రమంగా నీళ్లు అందక పంటలు ఎండిపోయేవి. ఎస్సారెస్పీ ఆయకట్టు భూములను స్థిరీకరించాలని గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఇక్కడి రైతులు కోరినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. రామ గుండం రైతుల కోసం ఒక ఎత్తిపోతల పథకం నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనా రాయణ అప్పటి సీఎం కేసీఆర్‌కు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చి అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో 2017 డిసెంబర్‌లో రూ.72 ఓట్లు మంజూరు చేయించారు. ఈ పథకానికి భూమి పూజ చేసేందుకు 2018 ఫిబ్రవరి 27న అప్పటి సీఎం కేసీఆర్ స్వయంగా ముర్ మూర్ గ్రామానికి వచ్చారు. హైదరాబాద్ సిటీ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి అబ్దుల్ కలాం సుజల స్రవంతి పథకాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కోసం ముర్మూరు వద్ద పంప్‌హౌస్‌ను నిర్మించారు. ప్రాజెక్టు నుంచి ఈ పంప్‌హౌస్ వరకు గల అప్రోచ్ కాలువకు ఎడమ వైపున 300 మీటర్ల దూరంలో రామగుండం ఎత్తిపోతల పథకానికి పంప్‌హౌస్ నిర్మించి అక్కడి నుంచి 5.5 కిలోమీటర్ల దూరం వరకు పైప్‌లైన్ వేసి 27ఎల్ కాలువకు లింకు చేయాలని, అప్రోచ్ కాలువకు కుడి వైపున మరో పంప్‌హౌస్ నిర్మించి పైపులైన్ ద్వారా 17ఎల్ కాలువకు లింకు చేయాలని అంచనాలు రూపొందించారు. ఈ పనులను ఏడాదిలోగా పూర్తి చేయాలని అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశించినప్పటికీ, నిధుల కొరత వల్ల ఆలస్యమయ్యింది. అర్ధాంతరంగా వదిలేసిన పనులను 2018లో గెలుపొందిన కోరుకంటి చందర్ మొదలు పెట్టించినప్పటికీ, 2023 ఎన్నికల నాటికి కూడా పూర్తి చేయించలేక పోయారు. తదుపరి ఎమ్మెల్యేగా గెలిచిన రాజ్ ఠాకూర్ మిగిలిన పెండింగ్ పనులతో పాటు ఎలక్ట్రికల్ ప్యానల్ పనులు, అప్రోచ్ కాలువ పనులు, సబ్‌స్టేషన్ నిర్మాణంతో పాటు మిగిలిన పనులు చక చకా చేపించారు. మొత్తానికి ఇక రామగుండం నియోజకవర్గంలోని రైతులు సాగునీరు విషయంలో ఇబ్బందులు పడే పరిస్థితులకు రాజ్ ఠాకూర్ చరమగీతం పాడారనే చెప్పుకోవచ్చు.

## ఇసుక లారీ డ్రైవర్ల ఆందోళన

**- ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు**

**- ఒక్కో లారీకి 3000 ఇస్తేనే లోడ్ చేస్తున్నారు**

**సూర్య ముత్తారం**



ఇసుక లారీ డ్రైవర్ల ఆందోళన, ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి ఇసుక క్వారీ నుండి సీరియల్‌లో ఉన్న లారీలను కాదని అక్రమంగా వస్తున్న కంపెనీ లారీల పేరుతో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఇసుక క్వారీ వద్ద లారీ డ్రైవర్లు ఆందోళన చేస్తున్నారు. రోడ్డు పొడవునా లారీలు నిలిచి ఉండడంతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా, ప్రమాదకరంగా మారాయి. తాము వారం రోజులుగా ఇల్లు వదిలి లారీలలో జీవిస్తున్నామని, ఇసుక కోసం ప్రభుత్వానికి డీడీ తీసి సీరియల్‌గా లారీలు పెట్టుకొని తాము ఉంటే, ఇసుక క్వారీ యాజమాని తమ లారీలను కంపెనీ లారీల పేరుతో అక్రమంగా తమకు ఇసుక పోయకుండా పంపిస్తున్నాడని డ్రైవర్లు ఆరోపించారు.


**- లారీకి 3 నుండి 4 వేలు ఇస్తేనే లోడ్ చేస్తాం అంటున్నారు**

ఒక్కో లారీకి ఇసుక క్వారీ వాళ్ళు మూడు నుంచి నాలుగు వేలు ఇస్తేనే లారీ లోడ్ చేస్తున్నారని స్వయంగా లారీ డ్రైవర్లే ఆరోపిస్తున్నారు. 100 లారీలు లోడ్ చేస్తే దాదాపు ఒకరోజు మూడు లక్షల అక్రమంగా వసూలు చేస్తున్నారని, ప్రభుత్వం ఇసుక కార్యాలయం పై నిఘా పెట్టి పాలసి ప్రకారం రూపాయి కూడా ఇవ్వద్దని చెప్తుంటే, ఇక్కడ క్వారీ యాజమాన్యం మాత్రం డబ్బులు ఇస్తేనే లోడ్ చేస్తున్నారని ఆరోపించారు. కంపెనీ పేరుతో క్వారీ యాజమాన్యం ఇసుకను అక్రమంగా తరలిస్తుతేటే టీఎస్ఎండిసి, మైనింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పైన వందల కొద్ది లారీలు పెట్టుకొని తాము ఇబ్బందులు పడుతున్నామని, అలాగే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, జిల్లా కలెక్టర్ స్పం దించి వెంటనే తమ సమ స్యలు పరిష్కరించాలని కోరారు.



## ఉచిత కంప్యూటర్ విద్యను అందించడం అభినందనీయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ విద్యను అందించడం అభినందనీయమని కమాన్పూర్ ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి పేర్కొన్నారు. కలవచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని శివరాం నగర్‌లో ఆధ్య కంప్యూటర్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా కంప్యూటర్ బేసిక్స్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శనివారం ఇన్స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమానికి వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన తిమ్మరాజు వంశీ , హైదరాబాద్‌లో కంప్యూటర్ సంస్థను నిర్వహిస్తూనే ఉమ్మడి కమాన్పూర్, రామగిరి మండలాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ విద్యను అందించడం అభినందనీయం అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలను సాధించాలని ఆకాంక్షించారు. అధ్య కంప్యూటర్ సంస్థ వ్యవస్థాపకులు వంశీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలనే ఉద్దేశం తో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులకు తమ సంస్థలోనే ఉద్యోగాలను కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆధ్య ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచితంగా కంప్యూటర్ విద్యను అందించడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మరాజు ప్రభాకర్ రావుతో పాటు ఇన్స్టిట్యూట్ ఇంచార్జ్ చంద్రకాంత్, ఇన్స్ ట్రక్టర్ బండారు వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువత వ్యాపారంలో ముందుండాలి

**- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**సూర్య మంథని**



యువత వ్యాపార వాణిజ్య రంగాల్లో ముందుండే విధంగా కృషి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన బూడిద రంజిత్ బ్రదర్స్, రమేష్ ఇరానీ చాయ్ హొటల్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదికల్లో కృషి విజ్ఞాన్ కేంద్రం (రామగిరి) ఆధ్వర్యంలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమంలో భాగంగా 20వ విడత నిధులను ప్రధానమంత్రి చేతుల మీదుగా విడుదల చేసిన కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసారము చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భక్తి శ్రీనివాస్, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్, కె.వి.కె రామగిరి శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస, డాక్టర్ వెంకన్న, డాక్టర్ నవ్య, మండల వ్యవసాయ అధికారి అలివేణి, పెద్దపల్లి మండలం ఆరు క్లస్టర్లు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినయ్, సువర్చల, పూర్ణచందర్, రచన, కల్పన, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## తారుపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై బాలింతలకు గర్భిణీ స్త్రీలకు వివరించారు. తల్లిపాలల్లో పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి అందుతుందని తప్పకుండా పిల్లలకు తల్లులు పాలు ఇవ్వాలని, అంగన్వాడి కేంద్రంలో ప్రతిరోజు భోజనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సావిత్రి పంచాయతీ కార్యదర్శి సందీప్, ఏఎన్ఎం సునీత, అంగన్వాడి టీచర్లు రాజమణి, శ్రావణి, ఆశ రాధ, గర్భిణీ స్త్రీలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ముత్తారం పి.హెచ్.సి ను ఆకస్మిక తనిఖీ

**- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య ముత్తారం**



ముత్తారం పీహెచ్‌సిను ఆకస్మికంగా తనిఖీ చేసి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ల్యాబ్‌లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఎంత మంది ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్‌లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని, ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అమరేందర్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బహిరంగ చర్చకు రాకుండా పారిపోయిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

**- ఎమ్మెల్యేసంజయ్ రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్**

**కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల నియోజకవర్గంలో రైతులకు యూరియా సరఫరా సరిపడ చేయడం లేదని ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బహిరంగ చర్చకు రాకుండా హైదరాబాద్ పారిపోయాడు అంటూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా మండిపడ్డారు ఇటీవల కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ రైతులకు యూరియా సరఫరా లో జింకు రెట్టింపు ధరకు కొనుగోలు చేస్తేనే పట్టాదారు పాస్ బుక్ కు  ఒక బస్తా యూరియా ఇస్తున్నారని ప్రభుత్వం పై తీవ్రమైన ఆరోపణలు పత్రిక ముఖంగా చేశారు దీనికి స్పందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు యూరియా సరఫరా విషయంలో రైతులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా సరఫరా చేస్తున్నదితెలంగాణ ప్రభుత్వమని అలాగే జింకు కొనుగోలుకు ఏ ఒక్క రైతును కూడా ఇబ్బంది పెట్టడం లేదని ఈ విషయం నిరూపించడానికి తాను బహిరంగ చర్చకు సిద్ధమని ఈనెల 2న కోరుట్ల మండలం ఐలాపూర్ రైతు వేదిక వద్దకు బహిరంగ చర్చకు రావాల్సిందిగా జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేసిన విషయం విధితమే అయితే స్థానిక ఎమ్మెల్యే శనివారం రోజు రైతు వేదిక వద్దకు బహిరంగ చర్చకు రాకుండా హైదరాబాద్ పారిపోయాడని కృష్ణారావు అన్నారు.ఐలాపూర్ రైతు వేదిక వద్ద బహిరంగ చర్చ కోసం అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ ఎమ్మెల్యే సంజయ్ చర్చకు రాకుండా వెళ్ళిపోయాడు ఈ సందర్భంగా జువాడి కృష్ణారావు మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పంట ప్రారంభమైన నాటి నుండి రైతులకు సరఫరా చేసినటువంటి యూరియా కంటే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 4 అంతల ఎక్కువ యూరియా సరఫరా చేసిందని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం సరఫరా చేసిన యూరియా కంటే ఈరోజు వరకు రాష్ట్ర ప్రభుత్వం 2166 టన్నుల యూరియా అదనంగా సరఫరా చేసిందన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా సరఫరా చేయడంలో కోతవిధిస్తుందని అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టితో రైతులకు సరిపడా యూరియా అందించిందని అన్నారు ఒక రాష్ట్ర ప్రభుత్వం సొంత బడ్జెట్ నుండి 21 వేల కోట్ల రూపాయల రైతు రుణాలను మాఫీ చేసింది భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్కటేనని అన్నారు దీంతోపాటు తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు రైతు భరోసా పథకం ద్వారా అందజేసిందని అన్నారు అలాగే రేషన్ కార్డులు అర్హులందరికీ పంపిణీ చేస్తున్నామని దీంతోపాటు ధనవంతుడు బీదవాడు అనే తేడా లేకుండా ధనవంతుడితో సమానంగా బీదవాడు భోజనం చేయాలని ఉద్దేశంతో భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని అన్నారు.అలాగే రేషన్ కార్డు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ పథకం కింద చేర్చిందని ఈ పథకాన్ని 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచిందని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నదని దీంతో బెంబేలెత్తిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేసి పబ్బం గడుపుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ఏమాత్రం అవగాహన ఎమ్మెల్యే సంజయ్ కి లేదని నెలలో మూడు వారాలు హైదరాబాదులోనే ఉంటాడని కేవలం ఒక్క వారం రోజులు నియోజకవర్గం లో ఉంటాడని ఆ వారం రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసి హైదరాబాదు వెళ్ళిపోతాడని అన్నారు. మెట్పల్లిలోనే ఉంటానని నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని మాట ఇచ్చి నెలలో మూడు వారాలు హైదరాబాదులోనే గడుపుతున్నాడని అన్నారు ఇది ప్రజలు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల నియోజకవర్గం లోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసిలు,మాజీ మండల పరిషత్ అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,రైతులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్టులను విమర్శించడం ముఖ్యమంత్రికి తగదు

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**

**సూర్య పెగడపల్లి**



ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులను విమర్శించడం సీఎం రేవంత్ రెడ్డికి తగదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో సత్యం మాట్లాడుతూ కొందరు జర్నలిస్టులు పని పాట లేక రోడ్ల మీద తిరిగే చిల్లర వెదవలని, వాళ్ళను చూస్తే దిగి పల్ల పల్ల కొట్టాల అనిపిస్తుందని, అ ఆ లు ఏబీసీడీలు రానివారు కూడా జర్నలిస్టు ముసుగులో చలామణి అవుతున్నారని, జర్నలిస్టులను వాడు వీడు అంటూ ఏకవచనంతో సంబోధించడం ముఖ్యమంత్రికి తగదన్నారు. తెలంగాణలో అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా ఆరు గ్యారంటీల పేరుతో ఎన్నో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక 100 రోజులు అని ఏడాదిన్నర  గడిచిన హామీల అమలు కాలేదని అన్నారు. సామాజిక మాధ్యమాలు ద్వారా ప్రజల పక్షాన ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి జీర్ణించుకోలేక జర్నలిస్టుల మీద అక్కసు వెళ్లగక్కడం సరైన పద్ధతి కాదని అన్నారు. అ ఆ లు ఏబీసీడీలు రాని టంగుటూరి అంజయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి కావచ్చు కానీ, ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజల సమస్యలను వెలికితీసే ప్రతి ఒక్కరు జర్నలిస్టులేనని అన్నారు. ప్రజల హక్కులు కాలరాయబడుతున్నపుడు ప్రశ్నించే ప్రతిఒక్కరు జర్నలిస్టేనని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చడానికి  ప్రజల సమస్యలను ప్రతిపక్షాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే ప్రతివాడు జర్నలిస్టు అనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలని అన్నారు. నైతిక విలువలతో నిజమైన వార్తలను ప్రసారం చేసే సామాజిక మాధ్యమాలు నేటి సమాజంలో ఎంతో అవసరమని అధికారంలో ఉన్న పార్టీకి కొమ్ము కాసి వార్తలు రాయడం మానుకోవాలని ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలే నిదర్శనమని అన్నారు.చట్టసభల్లో చట్టాలు చేసేవారికే విద్యార్హతలు అవసరం లేనప్పుడు పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సమాజాన్ని ప్రభావితం చేసి ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉండేవారు ప్రతి ఒక్కరు జర్నలిస్టుల లాంటి వారేనని అన్నారు. ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు గంగుల కొమురెల్లి,ప్రధాన కార్యదర్శులు కొత్తూరి బాబు, తోడేటి గట్టయ్య, కోట మల్లేశం మండల నాయకులు బోగ లతీష్,అంకం అనిల్ పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

**సూర్య ఎండపల్లి**

జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, జయంతి వేడుకలు ఎండపల్లి మండల కేంద్రంలోని వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ పింగళి వెంకయ్య, స్వాతంత్ర్య సమరయోధులు జాతీయ జెండా సృష్టికర్త ఇతను 1876 ఆగస్ట్ 2 న మచిలీపట్నం లో జన్మించాడు ఇతను 1916 లోనే జాతీయ జెండా రూపుదాల్చారు జాతీయ పతాకం వీధులలో ఎగురుతున్నంత కాలం మనకు గుర్తుంటారు. ప్రతి భారతీయుడు ఎప్పటికీ గర్వించే తీవర్ణ పథకాన్ని రూపొందించి మనకి అందించిన గొప్ప మహనీయుడు పింగళి వెంకయ్య, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కిరణ్ కుమార్ కిట్టు రాజేందర్,చంద్రన్న మల్లేష్, సి ఆర్పిఎఫ్



జవాన్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సవాలుకు వస్తె అక్రమ అరెస్టులా?

**- బిఆర్ఎస్ నాయకులు..**

**సూర్య మెట్‌పల్లి**



యూరియాపై చర్చకు రావాలని పిలుపునిచ్చీ చర్చకు వస్తుంటే అక్రమంగా అరెస్ట్ చేయిస్తారా అని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌ను యూరియాపై చర్చకు అయిలాపూర్ రైతు వేదిక వద్దకు రావాలని పిలుపు ఇవ్వడంతో శనివారం అయిలాపూర్ వెళుతున్న బిఆర్ఎస్ నాయకులు ఆకుల ప్రవీణ్, పీసు తిరుపతి రెడ్డి, పింజారి హరీష్, శ్యామ్‌లను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియాపై చర్చకు రావాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌ను జువ్వాడి కృష్ణ రావు పిలవడం విడ్డూరంగా ఉన్నదని కృష్ణ రావు మంత్రి, ఎమ్మెల్యే కాదని ఆయన ధర్మపురి కాంగ్రెస్ కార్యకర్త అని కార్యకర్త సవాల్ విసిరితే సవాలు స్వీకరించేది ఎమ్మెల్యే కాదని కార్యకర్తలు స్వీకరిస్తారని సవాలుకు జవాబు ఇచ్చేందుకు బయలుదేరితే పోలీసులతో అరెస్ట్ చేయించడం సిగ్గు చేటు అన్నారు. ఎమ్మెల్యే సంజయ్‌కు వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక అధికారం అడ్డుపెట్టుకుని ఇస్తారితిగా ప్రవర్తిస్తే సహించేది లేదని ఉద్యమాలు చేయడం కొత్తేమీ కాదని ఉద్యమాలతో బుద్ధి చెబుతామని అన్నారు.

## గొర్రెలకు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి...

**- పశు వైద్యాధికారి మనీషా పటేల్**

**సూర్య మెట్‌పల్లి రూరల్**



గొర్రెలకు వర్ష కాలంలో వచ్చే బ్లూ టాంగ్ వ్యాధి నివారణకు యజమానులు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి కొమ్మెర మనీషా పటేల్ అన్నారు. శనివారం మండలంలోని వెల్లుల్ల గ్రామంలో గొర్రెలకు వ్యాధి నిరోధక టీకాలు వేసారు. ఈ సందర్భంగా మనీషా పటేల్ మాట్లాడుతూ గొర్రెలలో ఈ వ్యాధి ఆర్బి వైరస్ వలన, క్యూలికాయిడ్ కీటకాలు కుట్టడం ద్వారా వ్యాప్తి చెందుతుందని, ఈ వ్యాధి వలన నాలుక నీలిరంగు కు మారడం, దవడలు వాపు రావడం, జ్వరం అధికంగా ఉండడం నోటి నుండి సొల్లు కారడం వంటి లక్షణాలు ఉంటాయని గొర్రెల యజమానులు ఈ వ్యాధి నివారణకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు.

## ఆరవెల్లిలో స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే పరిశీలన

**సూర్య పెగడపల్లి**



కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ సర్వే-2025లో భాగంగా కేంద్ర కమిటీ సభ్యులు శనివారం మండలంలోని ఆరవెల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం,కమ్యూనిటీ డంపింగ్ యార్డులు, హెల్త్ సబ్ సెంటర్, మతపరమైన సంస్థలు, ఇంకుడు గుంతలను పరిశీలించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించి వివిధ రకాలైన రిజిస్టర్లను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి, కేంద్ర టీం సూపర్వైజర్ వి.మధుకర్ జిల్లా ఎస్‌బిఎం కోఆర్డినేటర్ చిరంజీవి, ఈసీ రమాపతి, రజనీకాంత్  పంచాయతీ కార్యదర్శి అనిత, అంగన్వాడీ కార్యకర్తలు ఎంపీడబ్ల్యూఎస్ వర్కర్స్, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ టూడేస్ లీగ్ మ్యాచ్ లో " సెంచరీ"

**- సెంచరీతో సత్తా చాటిన కొడిమ్యాల జూనియర్ కాలేజీ విద్యార్థి "ఎర్రోజు తక్షిల్ "**

**- అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ కే. వేణు**

**సూర్య కొడిమ్యాల**




హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ టుడేస్ లీగ్ మ్యాచ్‌లో హైదరాబాదులోని మైనా బాద్ "వన్ ఛాంపియన్ గేమ్ స్టేడియంలో" శుక్రవారం నిర్వహించిన టుడేస్ లీగ్ మ్యాచ్‌లో కొడిమ్యాల చెందిన ఎర్రోజు తక్షిల్ అల్ రౌండ్ ప్రతిభ చూపించగా, 5 వికెట్స్ తీసి,127 (సెంచరి) రన్స్ చేసి, కొడిమ్యాల కాలేజీ యొక్క ప్రతిభను చూపించడం జరిగింది అని, సెంచరీ చేసిన తక్షిల్‌ను ప్రిన్సిపాల్ కే.వేణు, ఇంచార్జి ఫిజికల్ డైరెక్టర్ బి.భాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు, అభినందించారు.

# కిసాన్ సమ్మాన్ నిధి ఉత్సవ్ దివస్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి, కలెక్టర్

**సూర్య, చొప్పదండి**

శనివారం ప్రధాని నరేంద్ర మోడీ వారణాసి ఉత్తరప్రదేశ్ వేదికగా పియం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 20వ విడతగా జరిగే 20,500 కోట్ల నగదును 9 కోట్ల 70 లక్షల కంటే ఎక్కువ రైతులకు విడుదల చేసే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మి కుంట,వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ చొప్పదండిలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ పీఎం



కిసాన్ సమ్మాన్ నిధి 2019 లో ప్రారంభించారని ఎకరానికి 2,000 చొప్పున సంవత్సరానికి 6వేలు అందిస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం 20వ విడ తలో భాగంగా 20,500 కోట్ల రూపాయలను 9.70 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారని వివరించారు. అదే విధంగా రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చేపడు తున్న కార్యక్రమాల గురించి తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు చేపడుతున్న వ్యవసా య సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటారి జోన్-X, హైద్రాబాద్ నుండి ఎ. ఆర్. రెడ్డి, ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా.ఎన్.వెంకటేశ్వర్ రావు, సీనియర్ సైంటిస్ట్ & హెడ్, కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట భాగ్యలక్ష్మి, జిల్లా వ్యవ సాయ అధికారి, కరీంనగర్, ప్రియదర్శిని ఎ.డి.ఎ, చొప్పదండి, వంశీ కృష్ణ మండల వ్యవసాయ అధికారి, రోహిత్ ఉద్యాన అధికారి, చొప్పదండి డివిజన్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు వరం

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - రుద్రంగి మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభించిన విప్

**సూర్య, రుద్రంగి**

ఇందిరమ్మ ఇల్లు నిరుపేద కుటుంబాలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గం లో మొత్తం 3500 నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం విధించిన నిర్ణీత గడువు, సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సొంతింటి కల సహకారం చేసుకోవాలని అన్నారు. గత పది సంవత్సరాలుగా పేద ప్రజలకు ఎంతో ఎదురు చూసినా పేదల స్వంత ఇంటి కల నేడు నెరవేర బోతుదన్నారు. అనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మీకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇండ్లు పొందిన ప్రజలు అభిమానంతో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు పెట్టుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన



మన్నారు. తెలంగాణ మహిళా తల్లులకు ఆర్టీసీ ఉచిత బస్సుతో 200కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకుని ఇటీవలే సంబరాలను చేసుకోవడం జరిగిందన్నారు. 500 రూపాయలకే సిలిండర్, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 20వేల కోట్ల రుణమాఫీ, రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. నేడు వేములవాడ పట్టణంలో అడుగుజాగా లేని 144 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందించడం జరిగిందని తెలిపారు. పథకాలతో లబ్ది పొందుతున్న ప్రజలు ప్రభుత్వం చల్లగా ఉండాలని దీవెనలు అందిస్తు న్నారనీ అన్నారు. ఈ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని, అమలు కానీ ప్రజా సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఇంత త్వరగా పూర్తి చేసినందుకు అధికారులను, కాంట్రాక్టర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి తహసిల్దార్ పుష్పలత, హౌసింగ్ పీడీ శంకర్, డిఈ ముజఫర్, ఏఈ రాజమోహన్, ఎంపీడీవో నటరాజన్, మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత – మనోహర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగా నర్సయ్య, గండి నారాయణ, కేసి రెడ్డి నర్సారెడ్డి, కొమిరె శంకర్, పల్లి గంగా ధర్, మాడిశెట్టి అభిలాష్, తర్రె లింగం, పూదరి మహిపాల్, ఎర్రం అరవింద్, అక్కనపల్లి శ్రీనివాస్, మోతె నర్సయ్య, గంధం మనోజ్, గంగరాజం, శ్రీనివాస్‌తో పాటు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# నగరంలోని పలు డివిజన్‌లలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్‌లలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పర్య టించారు. శనివారం రోజు 10,11 డివిజన్ లకు చెందిన వార్డు కార్యాలయాలను సందర్శించి తనిఖీ చేశారు. సంబంధిత డివిజన్లకు చెందిన వార్డు కార్యాలయంలో నిల్వ చేసినా ఫర్నిచర్ సామాన్లను తొలగించి వాడుకలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 11 డివిజన్ పరిధిలోని న్యూ శ్రీనగర్ కాలనీలో నగర పాలక సంస్థ ద్వారా అభివృద్ధి చేసిన చిల్డ్రన్ పార్కును తనిఖీ చేసి పరిశీలించారు. మరో వైపు 12 వ డివిజన్ లో వార్డు కార్యాలయ భవనం తో పాటు 35 వ డివిజన్ సప్తగిరి కాలనీలో ఏర్పాటు చేస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య శాల



ఆధునీకరణ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మహిళా సంఘ భవనాన్ని సందర్శిం చి పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సప్తగిరి కాలనీ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంకు సొంత భవనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధునీ కరణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. సప్తగిరి కాలనీ మహిళా భవనంలో మరో వార్డు సంబంధించిన ఆఫీసును ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. నగర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో వార్డు ఆఫీసర్లకు వార్డు కార్యాలయా లను ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసోవాలని అన్నారు. 11,12 డివిజన్లలో కూడ వార్డు కార్యాలయాలను వాడుకలోకి తేవాలని కోరారు. న్యూ శ్రీనగర్ కాలనీలో గల చిల్డ్రన్ పార్కుల్లో చెడిపోయిన వాటర్ ఫౌంటెన్, జిమ్ము పరికరాలను మరమ్మతు చేసి ప్రజలకు వాడుక లోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదే శించారు. పార్కుల్లో ఎలాంటి చిన్న చిన్న మర మ్మతులు ఉన్న వాటిని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పోరేటర్ బుచ్చిరెడ్డి నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 4న ఇసుక వేలం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను ఈనెల 4న సోమవారం వేలం వేయనున్నట్లు తహశీల్దార్ రజిత తెలిపారు. పోతిరెడ్డిపల్లిలో అక్రమంగా నిల్వ చేసిన 135 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను ఈనెల 1న అధికారులు సీజ్ చేశారు. కాగా అట్టి ఇసుకను ఈ నెల 4న మధ్యాహ్నం తహశీల్దార్ కార్యాల యంలో వేలం వేయనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు 20 వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని పేర్కొన్నారు.

## ఇంటింటికి రాఖీ కార్యక్రమం

### - కేంద్ర మంత్రితో పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, కరీంనగర్**



రక్షా బంధన్ పండుగ సంద ర్భంగా మాన కొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి చేపట్టిన "ఇంటింటికి రాఖీ" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ శనివారం ఆవిష్కరణ చేశారు. గన్నేరువరం మండలంలోని ప్రతి గ్రామంలో రాఖీలతో పాటు పసుపు, కుంకుమను పంపిణీ చేస్తూ, మహాశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలను అరికట్టేందుకు, అనుబంధాల ప్రాధాన్యతను గుర్తు చేస్తూ గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ముత్యాల జగన్ రెడ్డిని మంత్రి అభినంది చారు. కార్యక్రమంలో పుప్పాల రఘు, సొల్లు అజయ్ వర్మ, వరాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు వ్యతిరేక ర్యాలీలో అద్విత విద్యార్థులు

**సూర్య, కరీంనగర్**



భగత్‌నగర్‌లోని అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ హై స్కూల్ విద్యార్థులు జాతీయ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పిలుపు మేరకు 'పొగాకు మానండి' అవగాహన ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. "హీరో అవ్వండి-పొగాకు మానండి" నినాదాలతో కూడిన ఈ ర్యాలీలో విద్యార్థులు స్వయంగా రూపొందించిన పోస్టర్లతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. స్కూల్ కాన్షియస్‌నెస్ క్లబ్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డైరెక్టర్ అనుదీప్ సొగాని, ప్రిన్సి పల్, ఉపాధ్యాయులు ప్రశంసలు అందించారు. ఈ కార్యక్రమాన్ని విజ యవంతంగా నిర్వహించిన ఐసీటీ విభాగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రిలే నిరాహార దీక్షను సందర్శించిన ఆర్డీవో రమేష్

**సూర్య, వీణవంక**



గత 24 రోజుల నుండి వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో గ్రామస్తులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కానీ ఏ అధికారులు స్పందిం చకపోవడంతో గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌తో పాటు మైనింగ్ అధికా రులకు, మంత్రులకు, ప్రజాప్రతినిధులకు పలు వినతి పత్రాలు అంద జేయడం జరిగింది. శనివారం హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, వీణవంక తహశీల్దార్ రజిత రిలే నిరాహార దీక్షను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పై అధికారులకు సమాచారం అందజే యడం జరుగుతుందని వారు తెలిపారు. త్వరలోనే సమస్య పరిష్కారం చేస్తానని మాట ఇవ్వడంతో గ్రామ ప్రజలు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని శ్రీరామ ఆసుపత్రిలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఉచిత శిబిరానికి హాజరైన సుమారు 150 మంది ప్రజలకు హెచ్.బి.ఎ 1 సి, బోన్ టెస్ట్, లిపిడ్ ప్రొఫైల్, షుగర్ టెస్టులు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మోదెపు శ్రీకర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన ఆరోగ్యాన్ని కాపాడు కోవడంలో శ్రద్ధ వహించాలని, వ్యాధి వచ్చే కన్నా ముందు వ్యాధి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సొంత వైద్యం కాకుండా వైద్యుని సలహా, సూచనల మేరకు మందులు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ ఆసుపత్రి యాజమాన్యం నంబి భరణి కుమార్, ముష్కే శ్రీనివాస్, సిబ్బంది సతీష్, సునీత, ఐశ్వర్య, అంజలి,శిరీష,సంధ్య,దీపిక పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేస్తాం


**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య, ఎండపల్లి/ వెల్గటూర్**

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేస్తాం అని సంక్షేమ శాఖ మంత్రి అద్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు, వెల్గటూర్ మండల కేంద్రం లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం రోజున నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అద్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొని వెల్గటూర్ మండలానికి మంజూరు అయిన 883 కొత్త రేషన్ కార్డులను ,ఎండపెల్లి మండలానికి మంజూరు అయిన 686 కొత్త తెల్ల రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం 37 లక్షల రూపాయలు విలువ గల 37 కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను, 15,25,500 రూపాయల విలువ గల 50 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. తదుపరి మహిళా భివృద్ధి శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించి పోస్టర్ను ఆవిష్కరించారు. ఆరు నెలలు నిండిన అంగన్వాడీ పిల్లలకి అన్నప్రాసన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ,రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని,సన్న బియ్యం,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,



మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి,మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృడ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కారక్రమాలు,అభివృద్ధి పనులు చేపడుతున్నదని, రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని,రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఎన్నో ఏళ్ళు ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల కల ఈ రోజు నెరవేరిందని,రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వీటన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,రేషన్ కార్డులు రానివారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం వెంటనే వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం కొత్త కార్డు రాని వారు ఇబ్బందులు పడాల్సిన పని లేదని,రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని,మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే వీలు ఉంటుందని,ఇది కాకుండా ప్రజాపాలనలోనూ ధరఖాస్తులు స్వీకరిస్తారని, వివరాలను పరిశీలించి. అర్హత ఉంటే కార్డును వెంటనే మంజూరు చేస్తారనీ, కుటుంబ సభ్యుల పేర్లు జోడింపు ప్రక్రియ కూడా వేగంవంతం చేయడం జరిగిందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులను మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మధుసూదన్ గౌడ్,వెల్గటూర్ ఎంపీడీవో కృపాకర్,ఎండపల్లి ఎంపీడీవో నరేష్ కుమార్, తాసిల్దార్ అనిల్ కుమార్, వెల్గటూర్ తాసిల్దార్ శేఖర్, ప్రజా ప్రతినిధులు. ఏంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, మద్దుల గోపాల్ రెడ్డి, ఉమ్మడి వెల్గటూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్, గూడ రామ్ రెడ్డి, ఏంసి వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మెరుగు మురళి గౌడ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- అన్ అకాడమీ ఆన్ లైన్ తరగతులను ప్రారంభించిన ప్రభుత్వ విప్**

**సూర్య, వేములవాడ**

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందజేస్తున్నమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల కళాశాల నందు అనకాడమీ ఆన్లైన్ డిజిటల్ ఎడ్యుకేషన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ముందు చూపుతో విద్యాశాఖను తన వద్ద ఉంచుకొని బడుగు బలహీన వర్గాల పిల్లలందరికీ కూడా మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో అనేక వినూత్న కార్యక్రమాలతో నూతన ఒరవడితో ముందుకు వెళుతున్నారు. దీనిలో భాగంగా మన జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించి మహిళా శిశు సంక్షేమ శాఖ సహకారంతో జిల్లాలోని అన్ని పాఠశాలలకు విస్తరించడం మంచి శుభ పరిణామం అని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఐఐటి ఫౌండేషన్, నీట్ మెడిసిన్, ఐఐటి జేఈఈ సంబంధించిన ఆన్లైన్ శిక్షణ



తరగతుల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసి వాటిని ప్రారంభించి వాటి యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి విద్యార్థుల కోసం నాణ్యమైన భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని అటువంటి ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్కిల్ యూనివర్సిటీ లాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు. ప్రతిరోజు ఈ పాఠ్యాంశాలని విద్యార్థిని విద్యార్థులకు చేరేలాగా ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని సూచించడం జరిగింది. దేశంలోని ప్రతిష్టాత్మక సంస్థలైన ఐఐటీలు ఐఏఎంలు ఎయిమ్స్ లాంటి సంస్థలలో పనిచేస్తున్న సిబ్బంది ఆ సంస్థలలో ఎంపికైన విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ శిక్షణను కొనసాగిస్తారని చెప్పారు. తద్వారా బడుగు బలహీనవర్గాలకు చెందిన పిల్లలకు కూడా అత్యంత నాణ్యమైన విద్య అందించే అవకాశం లభిస్తుందని తెలియజేశారు. మనం అందించే బోధనతో పాటు అదనంగా ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ఆన్లైన్ ద్వారా విద్యను కూడా అందించినట్లయితే భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగిందన్నారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన విద్యావేత్తలు శిక్షకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క విలువైన సూచనలను బోధనను అందిస్తారని తెలిపారు. విద్యార్థులు సైతం క్రమశిక్షణతో ఇప్పటినుండే ముందు చూపుతో వ్యవహరించాలని మంచి ఫలితాలు అందుకోవడానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. సందర్భంగా జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు సూచించారు.

## పారమిత వరల్డ్ స్కూల్‌లో ఘనంగా హౌస్ ప్రారంభ వేడుకలు

**సూర్య కరీంనగర్**

స్థానిక అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్‌లో హౌస్ ప్రారంభ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఈ .ప్రసాదరావు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పాఠశాల విద్యార్థులు గృహాల వారిగా పతాక ఆవిష్కరణ, క్రీడా ప్రమాణ స్వీకారం, అద్భుతమైన మార్చ్ పాస్ట్‌తో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం హౌస్ ప్రారంభ వేడుకలులలో భాగంగా విద్యార్థులను ధ్యానచంద్,ఆర్యభట్ట, సి.వి.రామన్,చాణక్య గృహాలుగా విభజించి, ఈ గృహ ప్రారంభోత్సవ వేడుకలను అట్టహాసంగా చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ "హౌస్ సిస్టమ్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమూహచేతన, క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందనీ, విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ఇది బాగా దోహదపడుతుందని పారమిత పాఠశాలల్లో గత 30 ఏళ్లుగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నాం" అని పేర్కొన్నారు. హెడ్ బాయ్,హెడ్ గర్ల్, ప్రతీ




గృహానికి క్యాప్టెన్, వైస్ క్యాప్టెన్, అసెంబ్లీ ,సిసిఏ,స్పోర్ట్స్ క్యాప్టెన్‌లను ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారనీ, ఈ గృహాలలోని విద్యార్థులు బృందాలుగా ఏర్పడి సాంస్కృతిక అంశాలు,క్రీడా అంశాలలో పోటీ పడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన ,వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, హౌస్ కన్వీనర్ కె.శ్రీనివాస్, పి.ఈ.టీలు జెట్టి శ్రీనివాస్, టి.శ్రీధర్, అశోక్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచడంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి

**- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు**

**సూర్య మంథని**



వర్షాకాల సీజన్లో ప్రతి ఒక్కరు మొక్కలను పెంచే విధంగా తగు విధమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు పెంచేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రిన్సిపాల్ ఉష, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఐదుగురు గంజాయి విక్రేతల అరెస్ట్

**- 2.250 కిలోల గంజాయి స్వాదీనం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల పట్టణ, కోడిమ్యాల పోలీసులు గంజాయి అమ్ముతున్న 5 గురు వ్యక్తులను పట్టుకున్నారని డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. వారి వద్ద నుండి రూ. 1,50,000 విలువ గల 2.250 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. శనివారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పూడూరు గ్రామానికి చెందిన ప్రశాంత్. చలిగల్‌కు చెందిన నవీన్, గంగాధర కు చెందిన వంశీలు నాగపూర్ నుండి గంజాయి తీసుకు వచ్చి అమ్ముతున్నారు. ఈ క్రమంలో జగిత్యాలకు చెందిన రణధీర్, అమర్ నాథ్, మల్లికార్జున్‌లకు విక్రయిస్తుండగా జగిత్యాల పోలీసులు పట్టుకొని అరెటస్టు చేసి రిమాండ్కు తరలించామన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ కర్ణాకర్, జగిత్యాల, కోడిమ్యాల ఎస్.ఐలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్‌లో ఫారెస్ట్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్**




స్థానిక మంకమ్మతోటలోని అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ పాఠశాలలో ఫారెస్ట్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించేందుకు ఈ తరహా కార్యక్రమాలు అవసరమన్నారు. అడవుల ప్రాముఖ్యత, వాయు కాలుష్య నివారణ, నీటి సంరక్షణలో వాటి పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు అందించిన "అడవి చేస్తుంది జీవితం" నాటికలు, వృక్ష గేయాలు, వృక్షాలు-జంతువుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరవ తరగతి విద్యార్థులకు షూస్ అందజేత

**సూర్య కరీంనగర్ / ఎల్.ఎం.డి కాలనీ**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్.ఎం.డి కాలనీలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు అశోక్ 5000 రూపాయల ఖర్చుతో విద్యార్థులందరికీ షూస్ స్వయంగా కొని తెచ్చి, ఈ రోజు పంపిణీ చేయడం జరిగింది. ఇటి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం ఫాతిమా, భాస్కర్ రెడ్డి, రవి, పిడి బన్సీలాల్, మురళీ కృష్ణ, విజయదేవి, సంపత్, సిఆర్పిలు శ్రీనివాస్, నరోత్తం, లచ్చమ్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ పంట సాగుకు పటిష్ట చర్యలు

## -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా -ఈ ఏడాది సాగు లక్ష్యం రెండు వేల ఎకరాలు

## -సబ్సిడీ పై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, రైతులకు నాలుగు ఏండ్ల పాటు ప్రోత్సాహకం అందజేత

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు పటిష్ట చర్యలు తీసుకుని పక్కా ప్రణాళిక ప్రకారం లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం 2025-26లో ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు అవగాహన సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వ్యవసాయ శాఖ,ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సంయుక్త సమావేశాన్ని ఏవో, ఏఈఓలకు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పెంచేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆయిల్ పామ్ మొక్కలు సరఫరా చేసేందుకు ప్రీ యూనిక్యూ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కేటాయించిందని తెలిపారు. ఆయిల్ పామ్ నర్సరీని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్ద బోనాల వద్ద రెండు ఎకరాల్లో ఏడాది వయసు ఉన్న మొక్కలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. నీటి పారుదల




సౌకర్యం ఉన్న రైతులకు మొక్కలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలాల వారిగా ఎంత టార్గెట్ ఇచ్చారు? ఎంత పూర్తి చేశారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీ ఎక్కడ ఉంది? దానిలో ఎన్ని మొక్కలు? ఏ విత్తనం వాడుతున్నారని మొక్కలు సరఫరా చేసే కంపెనీ బాధ్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ సాగు కోసం డ్రిప్ ఇరిగేషన్ అందుబాటులో ఉందని వెల్లడించారు. జనరల్ కేటగిరీ రైతులకు 80 శాతం, సన్న, చిన్న కారు రైతులకు 90 శాతం, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తామని తెలిపారు.జిల్లాలో 772 మంది రైతులు 2280 ఎకరాల్లో సాగు చేస్తున్నారని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం మరో రెండు వేల ఎకరాలు లక్ష్యంగా నిర్ణయించినట్లు కలెక్టర్ వెల్లడించారు. రెండు శాఖల అధికారులు సమన్వయంతో ఆయిల్ పామ్ సాగుతో కలిగే ప్రయోజనాలు వివరించాలని తెలిపారు. దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారని వివరించారు. అధికారులు నిర్ణయించిన లక్ష్యం తప్పకుండా పూర్తి చేయాలని సూచించారు. అర్హత, ఆసక్తి ఉన్న రైతులు తమ పరిధిలోని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.ప్రతి వారం వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని, నిర్ణయించిన లక్ష్యం ఎంత వరకు పూర్తి చేశారో ఆరా తీయాలని అధికారులను. అసైన్డ్ భూముల సాగు చేస్తున్న రైతుల పై దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగు పెంచేలా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డి డి శేఖర్, జిల్లా ఉద్యానవనఅధికారి లత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### చిరంజీవి అభిమాని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**సూర్య కరీంనగర్**



మెగాస్టార్ చిరంజీవి అభిమానిగా పేరుగాంచిన కమలాపూర్ మండలం శనిగరం గ్రామానికి చెందిన చెరిపెల్లి కిరణ్ కుమార్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు 20 వేల రూపాయల ఆర్థిక సహాయ చెక్కును శుక్రవారం కొత్తపెల్లి లోని ప్రజా కార్యాలయంలో అందజేశారు. చిరంజీవి సూచనల మేరకు చిరు స్నేహితుడు బస్వారాజ్ శ్రీనివాస్, భారత సహకార సేవా ఫోరం ద్వారా కిరణ్ కుమార్ పిల్లల విద్య కోసం ఈ సాయం అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్, కోడూరి హరికృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సాహెబ్ హుస్సేన్ జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్ జన్మదిన వేడుకలు వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సాహెబ్ హుస్సేన్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆ భగవంతుని ఆశీస్సులతో చల్లగా ఉండాలని పలువురు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, నాయకులు గెల్లు శ్రీనివాస్, కట్కూరి ఉపేందర్ రెడ్డి, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, రాచపల్లి సంపత్, మోటం శ్రీనివాస్, అందె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### స్మశాన వాటిక పనుల ప్రారంభం

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని ఆర్య వైశ్య హిందూ స్మశాన వాటిక చుట్టూ 5 లక్షల వ్యయంతో ఫినిషింగ్ వైరు వేసే పనులకు శనివారం శంఖుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, ఏతం సుధాకర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు గందె శ్రీనివాస్, హరి శంకర్, నార్ల రాజేందర్, గర్రెపల్లి శ్రీనివాస్, పూల్లూరి శ్రీకాంత్, కటకం శ్రీనివాస్, నూక శ్రీనివాస్, బల్లు పున్నం, రేణికుంట్ల సురేష్, నార్ల శ్రీనివాస్, గంగిశెట్టి ప్రభాకర్, యాంసాని శశిధర్, శివనాదుని శ్రీనివాస్, శ్రీనాథ్, అయిత బిక్షపతి, సురేందర్ పాల్గొన్నారు.

### బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు విశ్రమించేది లేదు

**- గుంజపడుగు హరిప్రసాద్**

**సూర్య కరీంనగర్**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆపేది లేదని బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్‌లో జరిగిన మీడియా సమావేశంలో, ఎమ్మెల్సీ కవిత చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షకు మద్దతుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కాంగ్రెస్, బీజేపీలు బీసీల పట్ల అన్యాయంగా వ్యవహరించాయని విమర్శించారు. మండల్ కమిషన్ నివేదికను అమలు చేయకుండా అడ్డుకున్న చరిత్రను గుర్తు చేస్తూ, బీసీ బిల్లుకు రేవంత్ రెడ్డి కృషి చేయకపోవడాన్ని తప్పుబట్టారు. ఈ పోరాటానికి బీసీ కులాల నుంచి సంపూర్ణ మద్దతు రావాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.

### క్షేత్ర పర్యటనలో సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్**



శనివారం రోజున రేకుర్తి, కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ (CBSE) విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా వ్యవసాయ భూమిని పర్యవేక్షించి రైతులు వరి నాటుతున్న సమయంలో విద్యార్థులు కూడా వారిని చూసి వరి నాటు వేయడంలో పాల్గొనడం జరిగింది. మరియు మట్టి యొక్క ప్రాముఖ్యత, విలువలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో భాగంగా క్షేత్ర పర్యటనలు ఎంతో ఉపయోగపడతాయని విద్యార్థులకు తొలి దశలోనే విలువలు తెలుసు కుంటారని ఇంచార్జ్ సంగీతని అభినందించారు.

### జవాన్, కిసాన్‌కే బిజెపి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత

**బీజేపీ మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్**

**సూర్య, గన్నేరువరం**



దేశానికి రక్షణగా ఉండే జవాన్ కు దేశానికి అన్నం పెట్టే కిసాన్ కి బిజెపి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ అన్నారు. శనివారం 20 వ విడత పీఎం కిసాన్ నిధులు విడుదల చేసి రైతుల ఖాతాలలో జమ చేసినందన వారణాసి నుండి భారత ప్రధాని నరేంద్ర మోడీ రైతులను ఉద్దేశించి ప్రసంగించగా ఆయన మాట్లాడుతూదేశంలో వ్యవసాయ అభివృద్ధికి, రైతుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం పాటుపడుతుందని ఆయన పేర్కొన్నారు.

### జిల్లాలో పదోన్నతుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**. - డీఈవోనీ కోరిన టిపిటిఎఫ్ నాయకులు**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా విద్యాశాఖకు నూతన నంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమింపబడిన జిల్లా విద్యాధికారి చైతన్యజైనిని మర్యాదపూర్వకంగా కలిసి టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ కార్యవర్గము, సీనియర్ కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంకె రామచంద్రారెడ్డి, వేల్పుల బాలయ్యలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల విద్యా రంగ సమస్యలపై సహృదావ వాతావరణంలో పరస్పర సహకారంతో పరిష్కార దిశలో నడుచుకుందామని, పరస్పరం విద్యాభివృద్ధికి సమిష్టి కృషి సల్పుదామని అందుకు టీపిటిఎఫ్ ఎల్లప్పుడూ సహకరిస్తుందని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి జానకి దేవి, రాష్ట్రకౌన్సిలర్ అర్కాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఇవ్వబోతున్న ప్రమోషన్ ప్రక్రియల జాబితాల తయారీలో, ఖాళీల భర్తీలో, సీనియార్టీ జాబితాలు రూపొందించడంలో పారదర్శకంగా , సజావుగా నిర్వహించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంకె రామచంద్రారెడ్డి వేల్పుల బాలయ్యలు రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ జానకి దేవి ,రాష్ట్ర కౌన్సిలర్స్ అర్కాల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ,పూర్వ జిల్లా ప్రధానకార్యదర్శి రాగళ్ల చంద్రశేఖర్, పూర్వ కార్యదర్శి ఎన్ బాలయ్య ,ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నాయకులు కోల రాజమల్లు, నేదూరి కనకయ్య పాల్గొన్నారు.

### వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ

### బీజేపీ, ప్రజావ్యతిరేక విధానాలను నిలువరించాలి

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి**

**సూర్య కరీంనగర్**



దేశంలో, రాష్ట్రంలో బీజేపీ పాలనను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చడంలో వెనుకడుగేస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి విమర్శించారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ నల్లవ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌తో కలిసి ఆవిష్కరించారు.సిపిఐ ఆవిర్భవించి 100 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 19-22 తేదీలలో మేడ్చల్‌లో రాష్ట్ర మహాసభలు, అనంతరం సెప్టెంబర్‌లో చండీగఢ్‌లో జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.భాజపా హిందుత్వ అజెండా దేశంమీద మోపుతుందని, అంబేద్కర్ రాజ్యాంగ హక్కులను హరిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్‌తో స్నేహపూర్వకంగా ఉన్నప్పటికీ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు పొనగంటి కేదారి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బత్తుల బాబు తదితరులు పాల్గొన్నారు.

### నోటీసులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయొద్దు

**- ఇరిగేషన్ శాఖ ఈఈని కోరిన మాజీ కార్పొరేటర్ ఎ.వి.రమణ**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ లోని సప్తగిరి కాలనీ ప్రాంతంలోని బతుకమ్మ కాలనీ ,హస్నాపూర్ కాలనీ నివాసులకు ఇరిగేషన్ శాఖ వారు నోటీసులు ఇస్తు తమ ఇళ్లను తొలిగించుకోవాలి లేదా చట్ట పరమైన చర్యలకు బాధ్యులు అవుతారు అంటూ భయభ్రాంతులకు గురి చేయడం పట్ల మాజీ కార్పొరేటర్ ఎ.వి. రమణ అభ్యంతరం వ్యక్తం చేసాడు.ఇరిగేషన్ శాఖ ఈఈకి ఇచ్చిన వినతి పత్రంలో ఈ ప్రాంతంలోని ప్రజలు గత ముప్పై సంవత్సరాలుగా స్థిర నివాసం ఏర్పార్చుకొని జీవిస్తున్నారని వీరంతా చట్టబద్ధంగా ఆయా స్థలాలు కొనుగోలు చేసుకొని ఇళ్ల నిర్మాణం చేసుకొని నగరపాలక సంస్థకు సక్రమంగా ఆస్తి పన్ను సైతం చెల్లిస్తున్న విషయాన్ని తన వినతి పత్రం ద్వారా ఈఈ దృష్టికి తీసుకు వెళ్ళాడు.ఇకనైనా NATIONAL DAM SAFETY ACT 2021 పేరిట యాక్ట్ కు ముందు నుండి స్థిర నివాసం ఏర్పర్చుకున్న వారిని వేదించడం ఆపాలని కోరాడు.అతడి వెంట ప్రాంత యువ నాయకులు సంగ రజనీకాంత్,పెంట నరేందర్,రాజు గౌడ్,ఎలాకుర్తి అనూస్,శంకర్,నాగరాజు,వినయ్,లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

### బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డిని

### కలిసిన మంథని నియోజక వర్గ సీనియర్ నాయకులు

**సూర్య మంథని**



పెద్దపల్లి జిల్లాకు ఈనెల 5వ తేదీన భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎన్ రాంచందర్ రావు మొదటిసారిగా వస్తున్న సందర్భంగా మంథని నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డితో కలిసి సమావేశం అయ్యారు. జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మంథని నియోజ కవర్గంలోని బిజెపి సీనియర్ నాయకులతో, నియోజకవర్గంలోని పలు విషయాలపై చర్చించి, రాష్ట్ర అధ్యక్షుని కార్యక్రమం గురించి సమాలోచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ , రామగిరి మాజీ మండల అధ్యక్షులు ములుమూరి శ్రీనివాస్, మంథని మాజీ మండల అధ్యక్షులు బోయిని నారాయణ, మంథని ముత్తారం మాజీ మండల అధ్యక్షులు బిరుదు గట్టయ్య, మహాదేవపూర్ మాజీ మండల అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ, మహా ముత్తారం మాజీ మండల అధ్యక్షులు పిల్లమర్రి సంపత్ పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యలను ఆపడానికి ప్రభుత్వం చట్టం చేయాలి

## - సంపూర్ణంగా రుణమాఫీ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం - తెలంగాణ రైతు సంఘం

**సూర్య, హుజురాబాద్**



దేశానికి అన్నం పెట్టే రైతన్నను కాపాడే స్థితిలో ప్రభుత్వాలు లేకపోవడంతో అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వాటి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర రైతు చట్టాలను చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోనిసిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర చట్టాలు లేకపోవడం మూలంగా రైతు అప్పుల పాలవుతూ వ్యవసాయాన్ని వదిలేసి పట్టణాలకు వలస పోతున్నారని అన్నారు. ఎన్నికల ముందు స్వామి నాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీ అమలు చేయలేమని చేతులెత్తేసిందన్నారు. అన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులకు శాస్త్రీయ మద్దతు ధరలు కేంద్ర ప్రభుత్వమే నిర్ణయించాలని అన్నారు. విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్రానికి సరిపడే విధంగా ఎరువులు సరఫరా చేయాలని, రాష్ట్రానికి యూరియా కోత విధించడం సిగ్గుచేటు అని అన్నారు.

**- సంపూర్ణంగా రుణమాఫీ చేయని ప్రభుత్వం....**

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమల్లో రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదన్నారు. అర్హులైన చాలా మంది రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ కాలేదని, రెండు లక్షల వరకు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భూ భారతిలో రైతు సమస్యలకు పరిష్కారం మార్గం రాష్ట్ర ప్రభుత్వమే చూపెట్టాలన్నారు. సాదా బైనమాలు అమలు చేయాలని కోరారు. జిల్లాలో తీవ్రమైనయూరియా కొరత ఉందని, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని, అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని, డిస్ట్రిబ్యూటర్లతో అధికారులు ములాకత్ అయ్యారని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో స్టాక్ పాయింట్లు తనిఖీలు నిర్వహించి జిల్లా రైతాంగానికి సరిపడే విధంగా యూరియా నిల్వలు ఉంచాలని అన్నారు. సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి ధాన్యం సేకరించి నాలుగు నెలలు గడిచిన నేటికి రైతుల అకౌంట్ లో డబ్బులు వేయలేదని, వెంటనే రైతుల అకౌంట్ లో డబ్బులు వేయాలని, సర్వే నెంబర్ యూనిట్ గా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటి సభ్యులు మిల్కూరి వాసుదేవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మరెడ్డి రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి వాసుదేవ్, జిల్లా సహాయ కార్యదర్శులు శీలం అశోక్, జూన్నుతుల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణ నారదభట్లకు సినారె సాహిత్య పురస్కారం

**సూర్య మంథని**



ప్రముఖ కవయిత్రి అరుణ నారదభట్ల ప్రతిష్ఠాత్మక సినారె సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రముఖ సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ మహాకవి సినారె కళాపీఠం ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. సినారె 94 వ జయంతి సందర్భంగా ఈనెల 3న (ఆదివారం) ఆమెకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన అరుణ ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఆమె ఇదివరకే రెండు వచన కవితా సంపుటాలను వెలువరించారు. 2016లో ఇన్నాళ్ల మౌనం తర్వాత, 2022లో లోపలి ముసురు పేరుతో కవితా సంపుటాలను ప్రచురించారు. మరో వచన కవితా సంపుటి ముద్రణకు సిద్ధంగా ఉంది. నా అమర్ నాథ్ యాత్ర పేరుతో ఒక ట్రావెలాగ్‌ను ఆమె వెలువరించారు. పద్య రచనలోనూ ఆమెది అందెవేసిన చేయి. 500కు పైగా అంశాలపై ఆమె ఛందోబద్ధ పద్యాలు రచించారు. అనంత ఛందస్సౌరభాలు శీర్షికన వెలువడిన పద్య సంకలనంలో వంద వృత్తాలతో వంద మంది కవుల పద్యాలు ఉండగా వాటిలో అరుణ పద్యాలకూ చోటు దక్కింది. వచన కవిత్వంలో ఆమెది ప్రత్యేక శైలి. ప్రకృతికి సంబంధించిన అంశాలు, తాత్విక, సామాజిక అంశాలు, మానవ సంబంధాలు, టెక్నాలజీ పరుగులో మారుతున్న జీవన విధానాలపై ఆమె లోతైన కవితలు రచిస్తుంటారు. అనేక పత్రికల్లో ఆమె రాసిన కవితలు అచ్చయ్యాయి. అరుణ భర్త ఎం.నారాయణ శర్మ ప్రముఖ సాహిత్య విమర్శకులు. అరుణ సినారె పురస్కారానికి ఎంపిక కావడం పట్ల సమైక్య సాహితీ సహా, పలు సాహితీ సంస్థలు హర్షం ప్రకటించాయి.

## ఆర్జీ-2లో క్వార్టర్ల కౌన్సిలింగ్

**సూర్య సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని 8వ కాలనీ లోని సిఇఆర్ క్లబ్ నందు జీడీకే-11 ఇంక్లైన్, ఓసీపీ-1 ఉద్యోగులలో ఇంత వరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ డిజిఎం (పర్సనల్) అరవింద్‌రావ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో 518 క్వార్టర్లకు గాను 114 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్ కి 48 మంది హాజరైనారు. అందులో 42 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, సీనియర్ ఎస్టేట్ అధికారి జె.సునీత, డివైపిఎం వేణు గోపాల్, సివిల్ ఇఇ ప్రతాపగిరి రాజు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్ క్లర్క్ మమత, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### - దరఖాస్తుకు చివరి తేదీ ఆగస్టు 13

**సూర్య గంభీరావుపేట**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ గంభీరావుపేట స్టడీ సెంటర్ లో బిఏ బీకాం బీఎస్సీ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, ప్రవేశాలకు అక్టోబర్ 13 చివరి తేదీ అని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి విజయలక్ష్మి, సమన్వయకర్త వి.వాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత, ఓపెన్ ఇంటర్ ఐటిఐ ఒకేషనల్ కోర్సులు చేసిన వారు డిగ్రీలో చేరేందుకు అర్హులని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత ధ్రువపత్రాలతో స్టడీ సెంటర్లో సంప్రదించాలని సూచించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సీలు ఇవ్వాలి

**సూర్య, హుజురాబాద్**

ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రెండు పిఆర్సీలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉపాధ్యాయుల, కార్మికుల, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటి రాష్ట్ర కార్యదర్శి ఎండి. ముజాహిద్ హుస్సేన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రావలసిన ఐదు డిఏలు, జిపిఎఫ్ మెడికల్ బిల్స్, సాలండర్లు, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు పరచి, పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు పరచాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికి ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని పూర్తి చేయలేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ చేసిన వారికి రావలసిన బిల్లులను ఇప్పటి వరకు కూడా మంజూరు చేయకపోవడం చాలా బాధాకరమైన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు గతంలో ఇచ్చిన హెల్త్ కార్డులను ఏ ప్రైవేట్ హాస్పిటల్ లో పనిచేయడం లేదని, కొత్త హెల్త్ కార్డులు ఉద్యోగులకు ఇవ్వాలన్నారు. ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలని ఆయన కోరారు.

## పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తమ చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ మండల పంచాయతీ అధికారి ఆరిఫ్ హుస్సేన్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రవీందర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్‌లు అన్నారు. శనివారం మండలంలోని ఆశన్నపల్లి, శ్రీరాంపూర్, మోట్లపల్లి గ్రామాలను సందర్శించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తల గురించి ప్రజలకు తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామాల్లో జరుగుతున్న నిరంతర పారిశుద్ధ కార్యక్రమాలను గూర్చి పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవగాహన కల్పించి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేపించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లి, పిచ్చి మొక్కలను ట్రాక్టర్ బ్లేడ్ తో శుభ్రం చేపించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు గ్రామపంచాయతీ సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు సంజీవ్, మహేందర్ రెడ్డి ,సత్య రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, గ్రామాల ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ఆడబిడ్డ పెళ్లికి అండగా ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం మాల్యాల గ్రామంలో నివాసముంటున్న పేద కుటుంబానికి చెందిన బొమ్మ సుమలత - అశోక్ గౌడ్ ల కూతురు అమూల్య వివాహానికి ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ బియ్యం మరియు పెళ్లి కూతురు అమూల్యకు పెళ్ళీ చీర అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ గత 21 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు పలు సేవకార్యక్రమాలు చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ సాయిలు గౌడ్, పంజాల సురేష్ గౌడ్,జక్కే విష్ణు గౌడ్,కూస రాజు,గుడ్లనరేష్,పొన్నం అంజయ్య గౌడ్,మూడేం కొమురవేల్లి, కన్నవీణ కుమార్,తొట్ల ఓదెలు, మామిడి రవి,ఉల్లి సదయ్య పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో మిగిలిన సిట్లకు స్పాట్ అడ్మిషన్

### - పాఠశాల ప్రిన్సిపల్ ఏ.శ్రీలత

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట తెలంగాణ మోడల్ స్కూల్ లో ఖాళీగా ఉన్న సీట్లకు, ఆరవ తరగతి నుండి ఇంటర్ మొదటి సంవత్సరం వరకు సోమవారం స్పాట్ అడ్మిషన్ సౌకర్యం కల్పించామని శనివారం పాఠశాల ప్రిన్సిపల్ ఏ శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పాఠశాలలో సంప్రదించి స్పాట్ అడ్మిషన్ పొందాలని, మండలంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలి

**సూర్య ఎలిగేడు**



రైతులు అధిక లాభాలను ఇచ్చే ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఉమాపతి పేర్కొన్నారు. నర్సాపూర్ గ్రామంలో శనివారం కొత్తిరెడ్డి మల్లారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో రెండున్నర ఎకరాలలో ఆయిల్ పామ్ పంటను నాటారు. ఈ రైతు ఇంతకుముందు ఐదు ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటను ఒక సంవత్సరం క్రితం ఆయిల్ ఫామ్ పంటను సాగు చేశారని తెలిపారు. ఈ పంట గురించి పూర్తిగా తెలుసుకొన్న ఈ రైతు మరో రెండున్నర ఎకరాల్లో సాగు చేసుకునేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఒక ఎకరం వరి పండించే పెట్టుబడితో మూడు ఎకరాల ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకోవచ్చున్నారు. అధిక దిగుబడులతో చాలా లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అభిలాష్, రైతులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

**సూర్య ఎలిగేడు**



శివ పల్లి, నర్సాపూర్ గ్రామాల్లోని అంగన్ వాడి కేంద్రాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ సూర్య కళ మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు డబ్బా పాలను తాగించకుండా, ఆరు నెలల వరకు తల్లిపాలనే అందించాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యత, విశిష్టతను మహిళలకు వివరించారు. అనంతరం పలువురు పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు కళావతి, స్వప్న, హేమలత, మహిళలు ఉన్నారు.

## మండల ఆర్ఎంపీల అధ్యక్షుడికి సన్మానం

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండల ఆర్ఎంపీల,పీఎంపీల నూతన అధ్యక్షుడు బొద్దుల జగదీశ్వర్ అలియాస్ జగన్‌ను శనివారం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమ దేవి స్టేడియంలో ఘనంగా సన్మానించారు. మండల శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు వాలీబాల్ టీం సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్ మాట్లాడుతూ అందరి సహకారంతో మూడవ సారి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీవీరావు, సూదుల ఐలయ్య, రొడ్డ శ్రీనివాస్, బుడిగే శ్రీధర్, బూర్గు రాజ్, ఏకు.విజయ్, చింతం. కిరణ్,అవునూరి శ్యామ్, కొత్త.మల్లి, భువనాల పరబ్రహ్మాచారి, దామోదర్ పత్తి తదితరులు పాల్గొన్నారు.

# త్రిశక్తి మాత ఆలయంలో లక్ష గాజుల అర్చన

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా లక్ష గాజుల అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం లక్ష గాజుల అర్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం లక్ష గాజుల అర్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో



ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దల ఉవాచ తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే. అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు. ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని ఆయన అన్నారు. శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదే. ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం. ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు. అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్ వివరించారు. అంతే కాకుండా శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసం ఎందు కంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని కటుకం గణేష్ పేర్కొన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, సభ్యులు గాజుల రమేష్, కరెంటు విజయ్, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ముల్క గంగాధర్, ఆలయ అర్చకులు శివ పాల్గొన్నారు.

# సవాల్‌కు ప్రతి సవాల్‌లు

## - ఐలాపూర్‌లో ఉద్రిక్తత - బీఆర్ఎస్ నాయకులు అరెస్టు

**సూర్య కోరుట్ల రూరల్**

యూరియా కొరత గురించి కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు సంజయన్న మాట్లాడిన మాటలకు బదులుగా కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అయిలాపూర్ రైతు వేదిక దగ్గరికి వస్తే చర్చిద్దాం అని విసిరిన సవాలు స్వీకరించి మెట్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు ఆకుల ప్రవీణ్, పీసు తిరుపతి రెడ్డి, మొరపు తేజ, పిన్జరి హరీష్, శ్యామ్, లను అయిలాపూర్‌కు తరలి వెళ్తుండగా వారిని వట్టివాగు వద్ద మెట్‌పల్లి పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టులు చేసి స్టేషన్ కు తరలించారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ధర్మపురి మండల్ తిమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్త జువ్వాడి కృష్ణారావు మొన్న యూరియా కొరత గురించి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, మాట్లాడిన మాటలకు ప్రతీకగా ఐలాపూర్ రైతు వేదిక దగ్గరికి వస్తే చర్చిద్దామని విసిరిన సవాలకు నీ స్థాయికి సంజయ్, ఎందుకు మా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సరిపోతారు అని ఈరోజు నియోజకవర్గ నలుమూలల నుండి బయలుదేరిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను పెద్ద సంఖ్యలో వస్తున్నారని తెలిసి ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని అడ్డం పెట్టుకొని పోలీస్ యంత్రాంగాన్ని వాడుకొని ఎక్కడి అక్కడ అక్రమ అరెస్టులు చేయించినావు ఇంత భయపడే వాడివి



సవాల్ విసిరినప్పుడు ఎవరు వస్తే ఏంటి ఎదుర్కోవాలి కదా అయినా మీరు ఇప్పటికీ ఏటువంటి పదవి చేయని వారికి ప్రజాక్షేత్రంలోనే లేరు మా కోరుట్ల నియోజకవర్గం ఏర్పడిన నుండి ఇప్పటికీ ఐదు సార్లు పోటీ చేస్తే కూడా మిమ్మల్ని ప్రజలు ఆదరించాను కూడా ఆదరించలేదు మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేసి ప్రజలు ఎన్నుకోబడిన మా ఎమ్మెల్యే సంజయ్ అన్న గారి మీదన మీరు సవాలు విసరడం ప్రజలు అసలు ఆదరించలేదు ఎన్నిసార్లు పోటీ చేసిన కూడా ప్రజాక్షేత్రంలో కానీ ప్రజలకు ఎప్పుడైనా ఏదైనా సేవ చేస్తే కదా మీరు ఇక్కడే అర్థమయిపోతుంది ప్రజలు మిమ్మల్ని అసలు గుర్తించని కూడా గుర్తించడం లేదు అంటే కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ఇన్ని రోజుల నుండి మీరు ఎన్నిసార్లు పోటీ చేసిన గెలిపించట్లేదని నియోజక వర్గం పట్ల కోపాన్ని చుయిస్తున్నారా మీకు నియోజకవర్గ మీద అంత చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో అధికారం ఉంది మీ కాంగ్రెస్ పార్టీ కదా ఇలా ప్రజలను తప్పుదోవ పట్టించే డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తే ప్రజలే గుర్తిస్తారు కదా మరి నీకు రైతుల పట్ల అంత చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికీ రైతు రుణమాఫీ కానీ రైతులు ఎంతోమంది ఉన్నారు మీ వ్యవసాయ శాఖ మంత్రి గారే చెప్తున్నారు కదా ఇంకా పూర్తిగా రైతు రుణమాఫీ కాలేదు రాష్ట్రంలో యూరియా కొరత ఉందని మరి మీకు అవసరమా సవాళ్లు విశ్రడం లేకుంటే ప్రజల్లో సంజయ్ అన్న గారికి వస్తున్న అభిమానాన్ని చూసి ఓర్వలేక ఇదంతా చేస్తున్నారా ఇప్పటికైనా ఈ బట్ట కాల్చి మీద వేసే రాజకీయాలు మానుకొని ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తే బాగుంటుందని మరియు రేపు నియోజకవర్గాలు విభజన జరిగితే మీరు ఎక్కడికి వెళ్ళిపోతారో తెలియదు ఇక్కడి నుండి వచ్చారో తెలియదు ఇలా సవాలు విసురుకుంటూ ప్రజలను తప్పు దోవ పట్టించుకుంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేసుకుంటూ ఎవరు ఏం చూడట్లేదు అనుకుంటే అది మీ మూర?త్వం ప్రజలు అందరు అన్ని గమనిస్తున్నారు రేపు ఏ ఎన్నికైన మళ్లీ కోరుట్ల నియోజకవర్గం గడ్డమీద అయినా ఏ ఊరిలో అయినా ఏ పట్టణంలో అయినా మళ్ళీ ఎగిరేది బిఆర్ఎస్ జెండా నే అని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నామని తెలిపారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయానిధి

## - మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య

**సూర్య కోనరావుపేట**

పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసాగా సీఎం సహాయనిది అని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంలో సీఎం సహాయానిధి నుండి మంజూరైన సుమారు 12 లక్షల 93 వేల విలువైన 40 చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు అయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేసిందన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పేద ప్రజలు



అనారోగ్యానికి గురై వైద్యం చేయించే స్థోమత లేని ఎంతోమంది పేదలు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం పొంది ఆరోగ్యంగా జీవిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎంతో మంది పేదల వైద్యానికి సీఎం సహాయానిధి ద్వారా చెక్కులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, గొట్టే రుక్మిణి, నందు గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు వెంకన్న, నాగరాజు, అజీమ్ పాషా, ప్రభాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు పల్లె రవీందర్ రెడ్డి, బాధవేని బాలరాజు, పుంగం గౌడ్ రాస రవీందర్ రెడ్డి, మంతెన మల్లేశం, బొర్ర రవీందర్, కార్తీక్ గౌడ్, పాకాల వినయ్ గౌడ్, పెంతల శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు అరికట్టాలి

## - బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజయ్య

**సూర్య కోరుట్ల రూరల్**



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ఏర్పాటైన నాటినుండి ఇప్పటివరకు లెక్కలేనన్ని సార్లు మాజీ సర్పంచ్లతో పాటు పార్టీ కార్యకర్తలను వివిధ కుంటి సాకులు చెబుతూ, కోరుట్ల చుట్టుపక్కల ఉన్నటువంటి పోలీస్ స్టేషన్‌లలో అక్రమ అరెస్టులు చేయడం శోచనీయమని కల్లూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య అన్నారు. యూరియాతోపాటు జింకు మరియు ఇతర ఎరువులను తీసుకోవాలని కొన్ని నిబంధనలను గూర్చి, శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ మాట్లాడిన మాటలను వక్రీకరించి, మమ్మల్ని పార్టీ కార్యకర్తలు అందరిని, రెచ్చగొట్టే విధంగా పత్రిక ప్రకటనలు చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోజు, ఆ పార్టీ ప్రకటనను ఖండించేందుకు మా తోటి సర్పంచులు పిడుగు సందయ్య రాధా, తిప్పమంగ రాజేందర్, తదితరులను కలిసి సవాల్‌ను స్వీకరించి ఐలాపూర్‌కి రావలసిందిగా విజ్ఞప్తి చేశాం దానిని దృష్టిలో ఉంచుకొని మమ్మల్ని అందరినీ ముందస్తు అరెస్టు చేస్తూ వారిని మాత్రం ఐలాపూర్ రైతు వేదిక వద్దకు పంపడం ఎంతవరకు సబబు అని అంజయ్య అన్నారు. కథలాపూర్ పోలీస్ స్టేషన్‌లో జిల్లా మాజీ రైతు సంఘం అధ్యక్షులు చీటీ వెంకట్రావు, పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి రాజేష్, ఐలాపూర్ బి ఆర్ ఎస్ నాయకుడు పిడుగు సందయ, నన్ను అరెస్టు చేసి మిగతా వారిని వివిధ పోలీస్ స్టేషన్లో ఉంచడం సబబు కాదని, త్వరలోనే దీనిపై ఒక మండల నాయకత్వంతో పాటు వివిధ హోదాలో ఉన్నటువంటి నాయకులతో చర్చలు జరిపుతామని అన్నారు.

# గడి బురుజు భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి

## - అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల తీర్మానం

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని కోటగడి బురుజుల యొక్క గ్రామకంఠంనకు చెందిన భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీలు శనివారం రోజు జి.ప్రభాకర్ భవనంలో సుతారి రాములు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గడి బురుజు ఆబాది స్థలం 3-21 గుంటల స్థలాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం గతంలో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ప్రకారం కూరగాయల మార్కెట్ లేదా మున్సిపల్ పార్కులకు కేటాయించాలని తీర్మానం ఇచ్చారు, గతంలో గడి బురుజుల చుట్టూ 300మీటర్ ల స్థలాన్ని వదిలి ఇంటి నిర్మాణానికి చేపట్టాలని నిబంధన చేయడమైనది అట్టి నిబంధనలను యధావిధిగా కొనసాగించాలని తీర్మానించడం జరిగింది. ఇట్టి తీర్మానాన్ని జిల్లా కలెక్టర్, పార్లమెంట్ సభ్యులు అరవింద్, శాసనసభ్యులు సంజయ్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగరావులు దృష్టి సారించి వెంటనే ప్రభుత్వపరంగా తగు చర్యలు తీసుకుని ఆ గ్రామ కంఠస్థల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు చిన్న విశ్వనాథం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జి తిరుపతి నాయక్, సిపిఐ ఎంఎల్ చింత భూమేశ్వర్, కాంగ్రెస్ నాయకులు వేగ్యారపు మురళి, బిఆర్ఎస్ నాయకులు ఎస్.డి అన్వర్, భూపెల్లి నగేష్, టిడిపి నాయకులు గజ్జల్లి రాజ గణేష్, ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ముజాహిద్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మహిపాల్ నాయక్, సిపిఐ సీనియర్ నాయకులు మౌలానా, రామీల రాంబాబు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కుంచెం శంకర్, ఎల్లా పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదివరాహస్వామి ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని స్వయంభూగా వెలిసిన ఆదివరాహస్వామి దేవస్థానంలో ఈ నెల 5,6,7 తేదీల్లో జరిగే స్వామి వారి జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను ఆదివరాహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కొసన కాంతరెడ్డి, ఆలయ అర్చకులు కలకుంట్ల వర ప్రసాద్ చార్యులు, తాడిచర్లలో కలిసి ఆది వరాహ స్వామి విగ్రహ ప్రతిమను అందజేసి ఆహ్వానించారు.

# జర్నలిస్టులను విమర్శించడం ముఖ్యమంత్రికి తగదు

## - అ ఆ లు ఏబీసీడీలు రానోల్లు ముఖ్యమంత్రులు, మంత్రులు కాలేదా?

## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

**సూర్య జగిత్యాల:**

కొందరు జర్నలిస్టులు అ ఆ లు ఏబీసీడీలు రానివారు కూడా జర్నలిస్టు ముసుగులో చలామణి అవుతున్నారని జర్నలిస్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాడు వీడు అంటూ సంబోధించడం పై బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యమంత్రి తన స్థాయికి తగ్గట్టుగా మాట్లాడాలని తన స్థాయిని తనే తక్కువ చేసుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణలో అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా ఆరు గ్యారంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక 100 రోజులు అని ఏడాదిన్నర గడిచిన హామీల అమలు ఏదని సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల పక్షాన ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి జీర్ణించుకోలేక జర్నలిస్టుల మీద అక్కసు వెళ్లగక్కడం సరైన పద్ధతి కాదని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చాక సాయుధ పోరాటంతోనే తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధ్యమని ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసిన సీతక్క మంత్రి కావచ్చు, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిషేధం విధించిన గద్దర్ పేరిట అవార్డులు



ప్రకటించవచ్చు అ ఆ లు ఏబీసీడీలు రాని టంగుటూరి అంజయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి కావచ్చా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయమని ప్రశ్నించే పత్రికల మీద యూ ట్యూబ్ ఛానెళ్ల మీద అక్కసు వెళ్లగక్కడం సరైన పద్ధతి కాదని మర్రిపల్లి సత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజల సమస్యలను వెలికితీసే ప్రతి ఒక్కరు జర్నలిస్టులేనని అన్నారు. ప్రజల హక్కులు కాలరాయబడుతున్నపుడు ప్రశ్నించే ప్రతిఒక్కరు జర్నలిస్టేనని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చుడానికి ప్రజల సమస్యలను ప్రతిపక్షాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే ప్రతివాడు జర్నలిస్టు అనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలని అన్నారు. నైతిక విలువలతో నిజమైన వార్తలను ప్రసారం చేసే సామాజిక మాధ్యమాలు నేటి సమాజంలో ఎంతో అవసరమని అధికారంలో ఉన్న పార్టీకి కొమ్ము కాసి వార్తలు రాయడం మానుకోవాలని ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలే నిదర్శనమని అన్నారు. చట్టసభల్లో చట్టాలు చేసేవారికే విద్యార్హతలు అవసరం లేనప్పుడు పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సమాజాన్ని ప్రభావితం చేసి ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉండేవారు ప్రతి ఒక్కరు జర్నలిస్టులేనని అన్నారు. ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు గంగుల కొమురెల్లి, ప్రధాన కార్యదర్శులు కొత్తూరి బాబు, తోడేటి గట్టయ్య, కోట మల్లేశం మండల నాయకులు బోగ లతీష్, అంకం అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# మధ్యాహ్న భోజన బిల్లులు వేంటేనే చెల్లించాలి

## - 6,7 తేదీల్లో సమ్మె చేస్తామంటూ నిర్వాహకులు నోటీస్

**సూర్య, ఇల్లంతకుంట.**



మధ్యహ్నభోజన బిల్లులు వెంటనే చెల్లించాలని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో రూ.10 వేల జీతం ఇస్తామని, అమలు చేయకపోవడం పై ఈ నెల 6,7 తేదీల్లో సమ్మె బాట కు సిద్ధమంటూ,మండల ఏమ్మార్వో ఉద్యోగులకు మధ్యాహ్న భోజన వంట కార్మికులు నోటీస్ ను అందజేశారు. శనివారం మండల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట పగటి పూట బైటాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కోడిగుడ్ల బిల్లులను ప్రభుత్వం గత పది నెలల నుండి ఇవ్వడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రూ.పదివేల జీతాన్ని ఇస్తానని, నేటికీ అమలు చేయకపోవడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు నిత్యవసర సరుకులు ప్రభుత్వమే సప్లై చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు 54,200 మంది కార్మికులు వున్నారని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం జీతం చెల్లిస్తున్న రూ. 3000, 2400 రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం 600 ప్రభుత్వం మెనూ చార్జీలు పెంచకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలంటే ఒక విద్యార్థికి స్లాబ్ రేట్ రూ.25లు ఖర్చు వస్తుందని,ఒక విద్యార్థి కి రూ. 25చెల్లించాలని లేకపోతే సరుకులు సప్లై చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ నెల 6,7 తేదీలలో మధ్యాహ్న భోజన వంటలు నిలిపివేస్తూ నిరసన ప్రదర్శనలు చేయాలనే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం చేపట్టబోయే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో నర్సవ్వ, సంతోష, బాలమణి,లత, రేణుక, లక్ష్మి, రాజవ్వ, మమత, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోగా రాజేశ్వరరావు బాధ్యతల స్వీకరణ

**సూర్య, ఇల్లందకుంట**



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీవోగా విధులు నిర్వహించిన రాజేశ్వరరావు ఇల్లందకుంట ఎంపీడీవోగా పదోన్నతిని పొంది శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో పుల్లయ్య పదవీ విరమణ పొందడంతో రాజేశ్వరరావుకు ప్రభుత్వం పదోన్నతి కల్పించి పోస్టింగ్ ఇచ్చారు. బాధ్యతల అనంతరం సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజాపాలనలో పారదర్శకత లోపం

## - మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య గంగాధర**



తెలంగాణ రాష్టంలో ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పారదర్శకత లోపం స్పష్టంగా కనబడుతుందని, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం ఒద్యారం గ్రామంలోని ఎస్,సి కాలనీలో శనివారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి సందర్శించారు. గుడిసెలలో ఉంటున్న మేము ఇందిరమ్మ ఇండ్లకు, కమీషన్ ఇస్తనే మీ పేరు జాబితా లో చేరుస్తామంటున్నారని ఆరోపించారు., జిల్లా కలెక్టర్ చెప్పిన, సీఎం రేవంత్ రెడ్డి, చెప్పినా మేం చెప్పిందే నడుస్తదని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంటున్నారని, కాలనీ వాసులు తమ గోడు వెళ్ళబోసుకున్నాట్లు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రుల నుంచి సీఎం దాక ఊకదంపుడు ఉపన్యాసం ఊదరగొడుతున్నారని, తమది పారదర్శక ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీలతో వారు ఇస్తానుసారంగా వారి అనుకూలంగా ఉన్నవారికే ఇందిరమ్మ ఇండ్ల జాబితా లో పేర్లు చేర్చారని మండిపడ్డారు. ఇందిరమ్మ కమిటీ లా కమీషన్ లా కమిటీ లా అని ఆగ్రహం వ్యక్తం చేసారు. అధికారులతో మాట్లాడుతూ, అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని అన్నారు.తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని

## - మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం రంగంపేట మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయులకు సూచనలు చేసారు .అనంతరం జనరల్ నాలెడ్జ్ లో ప్రశ్నలకు జవాబుల చెప్పిన విద్యార్థులకు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంగు ప్రవీణ్, ఉపాధ్యాయులు ముక్క దేవరాజ్ , బానల సుమలత, చేకూటి రాజాశేకర్ విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

# ఎస్జిటి తత్సమాన కేడర్ నుండి స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ కోసం ధ్రువపత్రాల పరిశీలనకు పిలుపు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారి చైతన్య జైని ఒక ప్రకటనలో పేర్కొనగా, ఎస్జిటి తత్సమాన కేడర్ నుండి స్కూల్ అసిస్టెంట్ పదోన్నతికి అర్హులైన వారి జాబితాను జిల్లా విద్యాశాఖాధికారిని వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు తెలిపారు.జాబితాలో పేరున్న ఉపాధ్యాయులు తమ విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ ధ్రువపత్రాలు, జిరాక్స్ సెట్, నిర్ణిత నమూనా, సర్వీస్ రిజిస్టర్‌తో సహా 03.08.2025 ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 వరకు, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, కరీంనగర్ లో జరగనున్న ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావాలని సూచించారు.అభ్యంతరాలుంటే వ్రాతపూర్వకంగా అర్జీలు సమర్పించవచ్చునని, గడువు అనంతరం వచ్చిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోబడవని పేర్కొన్నారు.

# ఢిల్లీ కాంగ్రెస్ లీగల్ కాన్ఫరెన్స్ లో వేములవాడ లీగల్ టీం

**సూర్య, వేములవాడ:**



న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ సదస్సులో శనివారం వేములవాడ లీగల్ సెల్ టీం సభ్యులు వోద్యారపు వేణు కుమార్, బీమా మహేష్ బాబు, కోయాల్కర్ శశి కుమార్, జట్టి శేఖర్, భగవాన్ పాల్గొన్నారు. రాజ్యాంగంపై సవాళ్లు దృక్పథాలు, పరిష్కారాలు, అనే అంశం పైన డిల్లీ విజ్ఞాన భవన్ వేదికగ జరిగిన జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా జాతీయ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్గే తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరా మయ్య, ప్రముఖ కాంగ్రెస్ నేతలు చిదంబరం, సింగ్వి, డీకే శివ కుమార్, అశోక్ గెహలాట్ రేణుక చౌదరి, రాజ్య సభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ పలువురు మంత్రులు జాతీయ నాయకులు పాల్గొని ప్రసంగించి నట్లు వారు తెలిపారు.

# మిర్యాల జన్మదిన వేడుకలు పేదలకు బియ్యం పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో పేదలకు 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. కొమిరే దుర్గమ్మ అనే వృద్ధురాలు ఇటీవల మృతి చెందగా నిరుపేదలైన ఆమె కోడలు రాజమ్మ, లక్ష్మీ లకు ఈ బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో పాశం శ్రీనివాస్ రెడ్డి, పింగిలి సంపత్ రెడ్డి, బోయినపల్లి శ్రీకాంత్ రావు, వీరగోని సంతోష్ గౌడ్, నడిపెల్లి ప్రదీప్ రావు, బొడిగ క్రాంతి కుమార్, రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్, చిరంజీవి, గండి శ్రీనివాస్, రాము, మారుతి, సురేందర్రావు, కేశవరావు, ఒర్రె సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల జిమ్ కోసం స్థల పరిశీలన

**సూర్య జమ్మికుంట**



నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహా భాగ్యం అన్న స్థాయిలో జమ్మికుంట మున్సిపాలిటీ ముందడుగు వేస్తున్నది. అందులో భాగంగానే 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల పక్కన మహిళలకు ప్రత్యేక జిమ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అయిదు జిమ్ములను మరమత్తులకు, మరియు మహిళలకు ప్రత్యేక జిమ్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వారు ఆమోదించినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, వాకర్స్ కు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అయిదు జిమ్ములకు టెండర్లు పిలిచి, వాటి పనులు ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపల్ బి రమేష్, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు నరేష్, వికాస్,ఈ ఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రామగుండం రైతులకు చుక్కనీరు కూడా ఇవ్వాలనే ఆలోచన చేయని కాంగ్రెస్

## -తాము చేపట్టిన ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన పేరిట ఆర్భాటం
## -మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని:** రామగుండం నియోజకవర్గంలోని రైతులకు చుక్కనీరు ఇవ్వాలని ఆలోచన కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి ఇక్కడి రైతుల ఉసురు పోసుకున్నారని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆరోపించారు. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రామగుండంలోని ఎల్లంపల్లి వద్ద గల గోదావరి నదిపై శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మించినప్పటికీ ఇక్కడి రైతులకు చుక్క నీరు ఇవ్వకుండా అరిగోస పెట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఎక్కడో ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిపైనే రామగుండం రైతులు ఆధారపడాల్సి దుస్థితికి కారణం కాంగ్రెస్ పార్టీ వారని ధ్వజమెత్తారు. చివరి ఆయకట్టు రైతుల పంట పొలాలకు నీళ్లు అందక పంటలు ఎండిపోతుంటే రామగుండం రైతుల కోసం ఒక ఎత్తిపోతల పథకం నిర్మించాలని బీఆర్ఎస్ పార్టీ మొదటిసారి అధికారంలోకి వచ్చాక అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 డిసెంబర్‌లో రూ.72 ఓట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పథకానికి భూమి పూజ చేసేందుకు 2018 ఫిబ్రవరి 27న కేసీఆర్ స్వయంగా ముర్ మూర్ గ్రామానికి వచ్చారని గుర్తు చేశారు. ఈ పనులను ఏడాదిలోగా పూర్తి చేయాలని అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశించినప్పటికీ, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పనులు ఆలస్యం అయ్యాయని, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే దాదాపు ఈ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనులు అన్నింటిని కూడా పూర్తి చేయడం జరిగింది, రైతులను అడిగితే ఎవరు దగ్గరుండి పైప్ లైన్ పనులు చేపట్టారు చెపుతారని అన్నారు. మిగిలి ఉన్న అరకొర పనులను పూర్తి చేసి, ఇప్పుడు ఏదో సాధించి నట్టుగా కాంగ్రెస్ వారు ఫోజులు కొట్టడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రజలు అన్ని గమని స్తున్నారని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే ఓటు ద్వారా కర్రు కాల్చి వాత పెడతారని కోరుకంటి చందర్ హెచ్చరించారు.



# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా కౌడగాని పద్మ-వెంకటేష్

**సూర్య బోయినపల్లి.** మండలం రత్నంపేట గ్రామానికి చెందిన కౌడగాని పద్మ గత నాలుగు సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగంనకు చెందిన తెలంగాణ మహిళా శక్తి అభియాన్ ఇంది రా మహిళా ఫెలోషిప్ ప్రోగ్రాంలో 9 నెలల పాటు ఇంటర్న్షిప్ చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ అల్లావేరు , ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను చిబ్ , తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి తెలంగాణ ఇంచార్జ్ మహమ్మద్ ఖలీద్ , ఇందిరా ఫెలో షిప్ కోఆర్డినేటర్ సల్ల సౌజన్య, శివ లాల్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కౌడగాని పద్మా వెంకటేష్ ను నియమించారు. ఈ సందర్భంగా కౌడగాని పద్మ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన జక్కిడి శివ చరణ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే అనునిత్యం మా కుటుంబంనకు అండగా నిలుస్తున్న చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం కి, ప్రభుత్వ విప్ ఆది శీనన్న కి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# కరీంనగర్‌లో నిషేదాజ్ఞలు కొనసాగింపు

## - బహిరంగ మద్యం సేవనంపై, డీజే, డ్రోన్ల వినియోగంపై, అనుమతిలేని సభలపై నిషేధం ఈ నెల 31 వరకు

**సూర్య కరీంనగర్** కరీంనగర్ నగరంలో శాంతిభద్రతలు, ప్రజల భద్రత దృష్ట్యా ఇప్పటికే అమల్లో ఉన్న నాలుగు ప్రధాన నిషేదాజ్ఞలను ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించామని కమీషనర్ ఆఫ్ పోలీస్ గౌష్ ఆలం, ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ మద్యం సేవనంపై నిషేధం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తించే వారి వల్ల మహిళలు, పౌరులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా నిబంధనలు కఠినంగా అమలు చేయనున్నారు.

**డీజే సౌండ్ వినియోగంపై నిషేధం**

వివిధ వేడుకల సందర్భంగా భారీ శబ్దాలతో డీజే వినియోగం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు, విద్యార్థులు, రోగులకు అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు. డీజేల వినియోగానికి అనుమతి లేవని, అవసరమైతే మైక్ సెట్లకు సంబంధిత ఎసిపి నుండి అనుమతులు తీసుకోవాలని తెలిపారు.

**డ్రోన్లు, మైక్రోలైట్ వినియోగంపై నిషేధం**

భద్రతా కారణాల దృష్ట్యా డ్రోన్లు, పారాగ్లైడర్లు, మైక్రోలైట్ ఏయిర్ క్రాఫ్టల వినియోగం నిషేధించబడినట్లు తెలిపారు. ఉగ్రవాద, అసాంఘిక శక్తులు వాటిని దుర్వినియోగం చేసే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

**అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు నిషేధం**

కమీషనరేట్ పరిధిలో ఏసిపిల అనుమతి లేకుండా ఎలాంటి సభలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని హెచ్చరించారు. భద్రతా కారణాల దృష్ట్యా అనుమతి తప్పనిసరని చెప్పారు. ఈ నిషేదాజ్ఞలు హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ చట్టాలు, ఐపిసి సెక్షన్ 188 ప్రకారం అమలులో ఉంటాయని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘ కార్యాలయాలను ఆకస్మికం తనిఖీ చేసిన జిల్లా సహకార అధికారి

**సూర్య మల్యాల** మల్యాల మండలంలోని పోతారం తకల పెల్లి నూక పల్లి మల్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయను శనివారం జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు ఈ సందర్భంగారికార్డులను యూరియాఇతరఎరువులనుపరిశీలించారురైతులకు ఆధార్ కార్డు పట్టాదారు పాసు పుస్తకాలు ను నమోదు చేసుకొని యూరియా అందించాలని డిసిఓలకు సూచించారు ఆయన వెంట జిల్లా సహకారశాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఏ మల్లేశం ప్యాక్ కార్యదర్శులు శ్రీనివాస్ అనిల్ కుమార్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు



# తల్లిపాలు అమృతం

**సూర్య మల్లాపూర్** తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని ఐసిడి ఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అన్నా రు. తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని సాతరం గ్రామంలో బాలింత ల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించారు. బిడ్డకు వెలకట్టలేని పోషకాలను అందించే తల్లిపాల ప్రాముఖ్యత వివరించారు. శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లి పాలు అమృతంలా ఫలితాన్ని ఇస్తుందని తద్వారా తల్లి బిడ్డలు ఆరోగ్య ంగా వుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ లు వనిత, అన్నపూర్ణ, మమత పాల్గొన్నారు.



# దేశాయిపల్లి నూతన రేషన్ కార్డుల పంపిణీ

**సూర్య బోయినపల్లి..**



తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకున్న నిర్ణయం పేదలకు రేషన్ కార్డు పంపిణి కార్యక్రమంలో భాగంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు బోయినపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో శనివారం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# బాబాని దర్శించుకున్న జగిత్యాల కోర్టు జడ్జి...రత్నాప్రభావతి

**సూర్య కోరుట్ల టౌన్** కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయం నకు జగిత్యాల జిల్లా కోర్టు జడ్జి రత్నప్రభవతి విచ్చేసి బాబా ని దర్శించుకొని సంధ్యా హారతి నందు పాల్గొనారు.వారిని దేవాల య అర్చకులు బాబా వారి శేష వస్త్రంతో సన్మానించి బాబా వారి ప్రసాదం అందజేశారు.ఆలయ కార్యనిర్వాహణ అధికారి కె. కాంతరెడ్డి కోరుట్ల ఎస్ఐ చిరంజీవి ని బాబా వారి శేష వస్త్రముతో సన్మానించి బాబా వారి ప్రసాదం అందజేశారు.



# కరీంనగర్ నగరంలో పోలీసుల మెరుపు నాఖా బందీ

**సూర్య కరీంనగర్**



శాంతిభద్రతల పరిరక్షణ మరియు నివారణ చర్యల్లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు నగర వ్యాప్తంగా మెరుపు నాఖాబందీ నిర్వహించారు. నగరంలోని 20 ప్రధాన కూడళ్ల వద్ద సుమారు 150 మంది పోలీసులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు, నంబర్ ప్లేట్ లేని వాహనాలు, ట్యాంపరింగ్ చేసిన నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాలు, మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ మరియు సరైన ధ్రువపత్రాలు (డాక్యుమెంట్లు) లేని వాహనాలను గుర్తించి సీజ్ చేశారు.ఈ కార్యక్రమం గురించి పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా ఇలాంటి తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ చర్యల ద్వారా నగరంలో నేరాలను నియంత్రించి, ప్రజలకు మరింత భద్రత కల్పించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# చేనేత సంఘానికి ఆల్ఫోర్స్ విద్యార్థులు

**సూర్య, హుజురాబాద్** క్షేత్ర పర్యటన ద్వారా విజ్ఞానాన్ని పొందే లక్ష్యంతో శనివారం హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్ విద్యార్థులు చేనేత సంఘాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేనేత కార్మికులు చేస్తున్న పని విధానాన్ని ప్రత్యక్షంగా చూసి వారిని అడిగి తెలుసుకున్నారు. నేత పని ఎలా చేస్తారు, దానికి ముందు ఎలాంటి పనులు చేయాల్సి ఉంటుందో వారిని అడిగారు. రాట్నం వడక డం, మగ్గం నేయడం లాంటి అనేక విషయాలను వారిని అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పరిశ్రమ పర్యటనలు విద్యార్థులలో అనుభ వాత్మక విద్యను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, చేనేత సంఘం మేనేజర్ వైకుంఠం, విద్యార్థులు పాల్గొన్నారు.



# రక్త, నేత్ర, అవయవ, శరీర దానాలు చేయడం సామాజిక బాధ్యత

## - జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ - మనం జీవించి ఉండగానే కొన్ని దానం చేయవచ్చు

## - జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి

**సూర్య-గోదావరిఖని:** రక్త, నేత్ర, అవయవ, శరీర దానాలను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చేపట్టాలని పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ సూచించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మెప్మా ఆర్.పి లకు రక్త, నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సూచన మేరకు అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరానికి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో సదాశయ ఫౌండేషన్ సమన్వయంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఆర్.పిలు తాము తరచుగా పాల్గొనే ఎస్.హెచ్.జి, ఎస్.ఎల్.ఎఫ్ సమావేశాల్లో రక్త, నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించాలని కోరారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాలను కూడా విజయవంతం చేయాలని కోరారు. జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ మరణానంతరమే కాకుండా మనం జీవించి ఉండగానే కొన్ని అవయవాలు దానం చేయవచ్చని అన్నారు. తల్లిపాలు, రక్తం, కాలేయం, క్లోమం, వెంట్రుకలు, చర్మం జీవించి ఉండగానే దానం చేయవచ్చని మరణానంతరం నేత్రాలతో పాటు ఇతర అవయవాలు కూడా దానం చేయవచ్చునని చెప్పుకొచ్చారు. రక్త దానం పై అపోహలు వీడి ఏడాదిలో కనీసం నాలుగు సార్లు రక్త దానం చేయాలని సూచించారు. బిడ్డ పుట్టిన అరగంట లోపు ముర్రు పాలు పట్టిస్తే శిశువులకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ఈ విషయం గురించి తల్లిపాల వారోత్సవాల సందర్భంగా విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి ఆర్ఎంఓ దండె రాజు మాట్లాడుతూ శరీర దానం వైద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వైద్య విద్యార్థులు భౌతిక కాయాన్ని ఒక దైవ స్వరూపంగా భావిస్తారని అన్నారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కెవిఎస్.వాసు మాట్లాడుతూ అమ్మ జన్మ నిస్తే, అవయవ దాత పునర్జన్మ నిస్తారని అన్నారు. స్వచ్ఛందంగా నేత్ర, అవయవ, శరీర దానం చేయాలనుకున్న వారు తమ ఫౌండేషన్ ప్రతినిధులను సంప్రదిస్తే అన్ని వివరాలు తెలియజేసి నమోదు చేయిస్తారని అన్నారు. భర్త మరణించిన దుఃఖాన్ని కూడా దిగమింగి అవయవ దానానికి అంగీకరించి ఎనిమిది మంది పునర్జన్మకు కారణమైన మెప్మా సిఓ శమతకమణి, తండ్రిని కోల్పోయిన బాధలో ఉన్నప్పటికీ నేత్ర దానానికి అంగీకరించి ఇద్దరికి కంటి చూపు ప్రసాదించడానికి కారణమైన మున్సిపల్ వెట్ సోర్సింగ్ ఉద్యోగి విజయ్ కు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందన పత్రం అందించి శాలువా కప్పి సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, మెప్మా టిఎంసి మౌనిక, మెప్మా ఆర్.పి లు పాల్గొన్నారు. కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది బృందం గౌతమి నగర్ లో ఇంటింటికీ తిరుగుతూ తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించారు. ఆస్తి పన్ను మదింపుకు సంబంధించి రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు ఆధ్వర్యంలో కొత్త ఇళ్ల కొలతలను నమోదు చేశారు.




# ఆర్జీ -2 ఏరియాలో 108 శాతం బొగ్గు ఉత్పత్తి


## - ఏరియా జీఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ** ఆర్జీ–2 ఏరియా జులై మాసానికి సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డన్ వెలికితీత మరియు రవాణా వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. జూలై మాసానికి సంబంధించిన నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో 6,80,500 టన్నులకు గాను 7,31,702 టన్నులు (108 శాతం), ఓబీ వెలికితీతలో 39,00,000 క్యూబిక్ మీటర్లగాను 39,80,550 క్యూబిక్ మీటర్లతో 102 శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. 2025 - 26 ఈ ఆర్థిక సంవత్సరానికి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో 19,87,900 టన్నులకు గాను 26,57,533 టన్నులు (134 శాతం), ఓబీ వెలికితీతలో 1,97,50,000 క్యూబిక్ మీటర్లగాను 1,90,92,165 క్యూబిక్ మీటర్లతో 97 శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తెలిపారు. అలాగే జూలై మాసంలో ఓసీపీ-3 సిహెచ్‌పి నుండి 7,17,011 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని వారు తెలిపారు. జూలై మాసంలో కంపెనీ మొత్తంలో అత్యధిక ఉత్పత్తి లక్ష్యాలు సాధించి ఆర్జీ–2 ఏరియాను మొదటి స్థానంలో నిలిపిన ఉద్యోగులందరికి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షాలను దృష్టిలో పెట్టుకొని 2025–26 ఆర్థిక సంవత్సరంలో ముందుగానే ఉత్పత్తి లక్ష్యాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. అందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. అలాగే ఈ మాసంలో గైర్హాజరు ఉద్యోగులకు మరియు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని, ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.



# ఘనంగా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి జన్మదిన వేడుకలు

**సూర్య, కరీంనగర్**



గజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఉత్సాహభరితంగా జరిగాయి. కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు కాళిచరణ్, JAC చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అరవింద్ రెడ్డి నాయకత్వ నైపుణ్యం, సేవాభావం ప్రతి ఉద్యోగికి ఆదర్శంగా నిలుస్తున్నదని వారు ప్రశంసించారు. పలువురు అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ వేడుక స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా ఆగస్టు 1వ తేది నుండి 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. జిల్లా ప్రజలు పోలీసులకి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు ఆధ్వర్యంలో రైతులతో కలిసి భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ 20వ పీఎం కిసాన్ డబ్బులు దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని దీనికి గాను కార్యకర్తలు రైతులతో కలిసి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. దేశాన్ని పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ పథకాలు పేద,మధ్య తరగతి ప్రజలకు అందుతున్నాయి. అలాగే ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేరుకే తప్ప ఏ ఒక్క పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం ఇందిరమ్మ ఇళ్లలో కనబడుతోంది అలాగే ఆరు గ్యారెంటీలో భాగంగా మహాలక్ష్మి, గృహజ్యోతి,500లకే సిలిండర్, రాజీవ్ యువ వికాస్,భూ భారతి పథకాలు గొప్పలు చెప్పుడు తప్ప చేసిందేమీలేదు.వీర్నపల్లి మండలంలో 200 మంది రైతులు 9వ ప్యాకేజీ కింద భూములు నష్టం పోయిన వారూ తమ యొక్క సర్వే నెంబర్లోని భూమి 2,3 గుంటలు పోతే మిగతా భూమికి రైతు భరోసా డబ్బులు ఎగవేసిందని మండిపడ్డారు రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు పాతాళంలో పాతిపడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాడుగుల లింబాద్రి, గంగాధర్ కుమార్, బూత్ అధ్యక్షులు బానోత్ శ్రీనివాస్, పెద్ది రాజు, బోడ వెంకట్, బండారి మహేష్, వినోద్, తౌటు రాజు, బానోత్ అరవింద్, లింబాద్రి, రైతులు పాశం నరసయ్య ,రాజేశం, లింబయ్య, శేఖర్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోలీస్ స్టేషన్ సందర్శన

## - పోలీస్ విధుల పై అవగాహన

**సూర్య,ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు అభ్యసన కార్యాచరణలో భాగంగా సందర్శించి, పోలీసుల విధులు, సేవల గురించి సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారుల సహకారంతో విద్యార్థులకు నిత్యజీవితంలో పోలీసులు అందించే సేవల గురించి వివరించడంతో పాటు, వారు ఎదుర్కొనే సవాళ్లను పోలీస్ అధికారులు విద్యార్థులకు తెలిపారు.ఎస్సై శ్రీనివాస్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు జాగ్రత్తలపై, అనుమానస్పద వ్యక్తుల నుండి భద్రత, హెల్ప్‌లైన్ నంబర్లు, తదితర అంశాలపై విలువైన సూచనలు అందించారు. విద్యార్థుల్లో పోలీసులపై విశ్వాసం పెంపొందించడంతో పాటు, బాధ్యతాయుతంగా ప్రవర్తించే పౌరులుగా ఎదగడానికి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్,ఉపాధ్యాయురాళ్లు బిన్సీ,లావణ్య, థెరెస్సా, లావణ్య, పోలీస్ సిబ్బంది ఫసివోద్దీన్, శ్రీనివాస్,బాల్ రెడ్డిలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం వల్ల పర్యావరణానికి మేలు

## - ఎంపిడిఓ శశికళ - రైలు బడిలో వనమహోత్సవం, కిచెన్ గార్డెన్

**సూర్య, ఇల్లంతకుంట**



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని ఎంపిడిఓ శశికళ అన్నారు. శనివారం మండలం లోని కందికట్కూరు రైలు బడి (ఎస్సీ కాలనీ) పాఠశాలలో వనమహోత్సవం, కిచెన్ గార్డెన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంపిడిఓ శశికళ వన మహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఈ సందర్భంగాఎంపిడిఓ మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన పర్యావరణానికి మేలు జరుగుతుందని, సమయానికి వర్షాలు కురుస్తాయని సమాజానికి మేలు జరుగుతుందని తెలిపారు. కిచెన్ గార్డెన్ పాఠశాలలో ఉండడం వలన పాఠశాల వంటకు కావలసిన నాణ్యమైన కూరగాయలను సమకూర్చుకోవచ్చన్నారు. పాఠశాల తరగతి గదుల్లో వేసిన చిత్ర పటాలను తిలకించారు. పర్యవేక్షించి పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న కార్యక్రమాలను చూసి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనుమోజు రాజు, అంగన్వాడి టీచర్ లక్ష్మీ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.